## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం




JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:20 | ఆదివారం ఆగస్ట్ 30, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ప్రధాని పర్యటన.. తాష్కెంట్‌లో భారత జాతీయ జెండా రెపరెపలు

- ఉజ్బెకిస్తాన్, కిర్గిజ్‌స్తాన్‌లకు పర్యటన
- ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 1 వరకు
- ఇరు దేశాలతో సంబంధాల బలోపేతమే లక్ష్యం



**తాష్కెంట్‌లో ఘన స్వాగతానికి ఏర్పాట్లు**

మోదీ పర్యటన సందర్భంగా ఉజ్బెకిస్తాన్ రాజధాని తాష్కెంట్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నగరంలోని ప్రముఖ భవనాలు, ప్రాంతాల్లో భారత్–ఉజ్బెకిస్తాన్ స్నేహానికి ప్రతీకగా భారత జాతీయ పతాకాన్ని ప్రదర్శించారు. ఓ భవనంపై భారీగా త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



**ద్వైపాక్షిక బంధంపై దృష్టి**

భారత్, ఉజ్బెకిస్తాన్ మధ్య రాజకీయ, ఆర్థిక, రక్షణ, వాణిజ్య, సాంకేతిక రంగాల్లో సహకారం కొనసాగుతోంది. ఈ సంబంధాలను మరింత విస్తరించే అంశాలపై ఇరు దేశాల నాయకులు చర్చించే అవకాశం ఉంది. వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ టెక్నాలజీ, ఇంధనం, ఆరోగ్యం, విద్య, రక్షణ సహకారం వంటి అంశాలు చర్చల్లో ప్రాధాన్యం పొందనున్నాయి.



**ఉజ్బెకిస్తాన్ తర్వాత కిర్గిజ్‌స్తాన్**

ఉజ్బెకిస్తాన్ పర్యటన అనంతరం మోదీ కిర్గిజ్‌స్తాన్‌కు వెళ్లనున్నారు.



**మధ్య ఆసియాకు వ్యూహాత్మక ప్రాధాన్యం**

మధ్య ఆసియా ప్రాంతం భారత్‌కు వాణిజ్యం, ఇంధన భద్రత, కనెక్టివిటీ, ఉగ్రవాద వ్యతిరేక సహకారం వంటి అంశాల్లో వ్యూహాత్మకంగా కీలకం.




- వాణిజ్యం: విస్తరణకు అవకాశాలు
- ఇంధన భద్రత: దిశగా ముందుకు
- కనెక్టివిటీ: కొత్త మార్గాలు

సోనియా బుక్ వివాదంపై భాజపా

## అది ఆత్మకథనా.. కల్పిత గాథనా:

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకాన్ని భారత్‌లో తాము ప్రచురించడం లేదని పెంగ్విన్ సంస్థ ప్రకటించడం రాజకీయంగా వివాదాస్పదమైంది. ప్రచురణ సంస్థ మోదీ ప్రభుత్వ ఒత్తిడికి లొంగిపోయిందని కాంగ్రెస్ ఆరోపించగా.. పుసక్తంలోని కంటెంట్‌పై భాజపా ప్రశ్నలు లేవనెత్తింది.




2లో

## వరదల్లో కొట్టుకొచ్చిన 'లాకర్'..

**రూ.లక్షలు లూటీ చేసిన స్థానికులు!**

నేపాల్‌లో ఆకస్మిక వరదలు సృష్టించిన విలయం తీరని నష్టాన్ని మిగిల్చింది. గ్రామాలకు గ్రామాలు కొట్టుకుపోవడంతో ప్రాణ, ఆస్తి నష్టం భారీగానే నమోదవుతోంది. విపత్తు వేళ బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం వివరాలు సేకరిస్తున్న క్రమంలోనే ఓ ఘటన చోటుచేసుకుంది. వరదల్లో ఓ బ్యాంకు లాకర్ కొట్టుకురాగా.. దాన్ని పగలగొట్టిన కొందరు వ్యక్తులు అందులో ఉన్న నగదును దోచుకెళ్లారు.

పేజి 2లో ▶



## విజయవాడలో మహిళపై సామూహిక అత్యాచారం?

ఒంటరిగా ఉంటున్న మహిళపై దాడి
ఐదుగురు యువకులపై ఆరోపణలు
మద్యం మత్తులో ఘటన జరిగినట్లు సమాచారం
స్పందించకపోవడంతో ఆసుపత్రికి తరలింపు
బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు
మహిళ స్టేట్‌మెంట్ రికార్డు చేసిన పోలీసులు
నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ
ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగింపు



విజయవాడ: విజయవాడ నగరంలోని వాంబే కాలనీలో ఒంటరిగా ఉంటున్న మహిళపై ఐదుగురు యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. బాధిత మహిళ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్థానికుల కథనం ప్రకారం.. వాంబే కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్‌లో ఓ మహిళ ఒంటరిగా నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో ఆదివారం అర్ధరాత్రి స్థానికంగా జులాయిగా తిరిగే ఐదుగురు యువకులు మద్యం మత్తులో ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. సోమవారం ఉదయం మహిళా ఎంతసేపటికీ స్పందించకపోవడంతో చుట్టుపక్కల వారు ఆమెను ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం నున్న పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించడంతో పోలీసులు ఆమె స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. అనంతరం నిందితులను అదుపులో తీసుకుని విచారిస్తున్నట్లు నున్న గ్రామీణ పోలీస్ స్టేషన్ సీఐ తెలిపారు

# తెలంగాణ ఉద్యమకారుల రుణం తీర్చుకోవడం ప్రభుత్వ బాధ్యత: రేవంత్

## ఉద్యమకారుల గుర్తింపుపై కమిటీ భేటీ

- సీఎంకు నివేదిక అందజేత
- గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశం
- ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు
- డిజిటల్ దరఖాస్తుల స్వీకరణ
- 250 గజాల స్థలంపై సానుకూలత
- పింఛన్ అందించేందుకు సుముఖత
- హెల్త్‌కార్డుల జారీకి సానుకూలత
- ఉచిత బస్సు ప్రయాణం కల్పించే యోచన

హైదరాబాద్: తెలంగాణ ఉద్యమకారుల రుణం తీర్చుకోవడం ప్రభుత్వ బాధ్యత అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రితో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ భేటీ అయింది. కమిటీ సభ్యులు కేశవరావు, కోదండరామ్, రాములునాయక్, మోతె శోభన్‌రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీలతో జరిపిన సంప్రదింపుల వివరాలతో కూడిన నివేదికను సీఎంకు అందజేశారు. ఉద్యమకారుల గుర్తింపు కసరత్తును జాప్యం లేకుండా పూర్తి చేయాలని సీఎం వారికి సూచించారు. ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేసి డిజిటల్ దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇచ్చేందుకు, పింఛన్, హెల్త్‌కార్డులు, ఉచిత బస్సు ప్రయాణం కల్పించేందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నట్లు కమిటీ వెల్లడించింది.



## ఏపీలో పాల సేకరణ ధర పెంచిన విజయ డెయిరీ



విజయవాడ (చిట్టినగర్): పాడి రైతులకు విజయ డెయిరీ శుభవార్త అందించింది. పాల సేకరణ ధర పెంచుతున్నట్లు ప్రకటించింది. పాడి రైతుల నుంచి సేకరించే పాలకు లీటరుకు రూ.3 చొప్పున పెంచుతున్నట్లు తెలిపింది. ప్రస్తుతం ఉన్న ధర రూ.85ను రూ.88కి పెంచుతున్నట్లు ఎండీ ఈశ్వరరావు తెలిపారు. సెప్టెంబర్ 1 నుంచి ఈ ధరలు అమల్లోకి రానున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఏపీ వాణిజ్య పన్నుల శాఖలో ముగ్గురు అధికారుల డిస్మిస్



అమరావతి: ఏపీ వాణిజ్య పన్నుల శాఖలో సంచలనం చోటుచేసుకుంది. అవినీతి ఆరోపణలు రుజువుకావడంతో అప్పటి డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ (స్టేట్ టాక్స్) కె.సంధ్య, జీఎస్టీ అధికారి బి.మెహర్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ కేవీ చలపతిని సర్వీసు నుంచి డిస్మిస్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.






# సెప్టెంబర్ 6న చలో హైదరాబాద్: ఉద్యోగుల జేఏసీ

- పెండింగ్ పీఆర్సీ విడుదల చేయాలి
- డీఏలు వెంటనే ఇవ్వాలి
- సీపీఎస్ రద్దు చేయాలి
- ఓపీఎస్ అమలు చేయాలి
- సెప్టెంబర్ 1న సీపీఎస్ విద్రోహ దినం
- నల్ల బ్యాడ్జీలతో నిరసనలు
- ప్రభుత్వ కార్యాలయాల ముందు ఆందోళనలు
- సెప్టెంబర్ 6న చలో హైదరాబాద్
- ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో సంకల్ప సభ
- ఉద్యమ కార్యాచరణపై జేఏసీ నిర్ణయం




హైదరాబాద్: తెలంగాణ ఉద్యోగుల జేఏసీ మరోసారి ఉద్యమ బాట పట్టింది. పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ, డీఏలను వెంటనే విడుదల చేయడంతోపాటు.. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేసింది. సెప్టెంబర్ ఒకటిన సీపీఎస్ విద్రోహ దినం, సెప్టెంబర్ 6న చలో హైదరాబాద్ చేపడుతున్నట్లు తెలిపింది. ఇందుకోసం కార్యాచరణ సిద్ధం చేసింది. హైదరాబాద్‌లో జేఏసీ భాగస్వామ్య సంఘాలతో సమావేశమైన జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ ఏొడ్నాల రాజశేఖర్.. ఉద్యోగుల సమస్యలు, పెండింగ్ డిమాండ్లు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు.
సెప్టెంబర్ ఒకటో తేదీని సీపీఎస్ విద్రోహ దినంగా పాటించాలని జేఏసీ నిర్ణయించింది.

పేజి 2లో ▶

## కూటమిది నాటే సంస్కృతి

భూమాత పరిరక్షణ అందరి కర్తవ్యం
అరణ్యారామంలో రావి--వేప మొక్కలు నాటిన నాగబాబు
పర్యావరణంలో భారత్ ప్రపంచానికే ఆదర్శం
రూ.24 కోట్లతో అరణ్యారామం నిర్మాణం



**మంగళగిరి, ఆగష్టు 29 :**
హరిత ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ కొణిదెల నాగబాబు పిలుపునిచ్చారు.

పేజి 2లో ▶

# సంపాదకీయం

## 'తెలుగు తక్కువ' తరానికి దారేది?



ఏడాదికి రెండుసార్లు.. ఇంకా కచ్చితంగా చెప్పాలంటే ఆర్నెల్లకోసారి మనకు తెలుగు భాష గుర్తొస్తుంది. ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవం, ఇంకో ఆర్నెల్లకు ఆగస్టు 29న తెలుగు భాషాదినోత్సవం సందర్భంగా భాష గురించి మాట్లాడుకుంటాం. తెలంగాణ ఏర్పడిన తరువాత సెప్టెంబర్ 9ని తెలంగాణ భాషా దినోత్సవంగా పాటిస్తున్నారు. ఏమైనా, భాష గురించి ఈ రోజుల్లో చర్చించుకోవటానికైనా ఈ 'దినోత్సవాలు' పనికొస్తున్నాయి. తెలుగు భాషకు ఇంగ్లీష్ వల్ల పెనుప్రమాదం వచ్చిందని ఈ సందర్భంగా ఉపన్యాసాలు ఇవ్వటం, అందులో మీడియా భాష మీద నాలుగు రాళ్ళేసి వెళ్ళటం క్రమం తప్పకుండా జరుగుతోంది.

వాడుక భాషలో ఇంగ్లీష్ మాటలు ఎక్కువగా వస్తున్నాయనే విమర్శ ఉన్నమాట నిజం. ఇంగ్లీష్ మీడియం చదువులు ఒకవైపు, మీడియాలో అనవసరపు ఇంగ్లీష్ మాటల వాడకం ఇంకోవైపు ఈ పరిస్థితిని మరింత దిగజారుస్తూ వస్తున్నాయి. అయితే, సంస్కృతం వాడకం సంగతేంటి? 'జనని సంస్కృతంబు ఎల్ల భాషలకు' అనే మాట నిజమే అయినా, ఇంకా ఎంత కాలం అదే సంస్కృతంతో తెలుగుకి దూరమవుదాం? 'వాడుక భాష' అనకుండా 'వ్యావహారిక భాష' అనటంలోనే మనకున్న సంస్కృత ప్రేమ అర్థమవుతోంది. ఏదైనా ఒక ఇంగ్లీష్ మాట వస్తే దాన్ని తెలుగులో చెప్పాలనుకున్నప్పుడు మనం సంస్కృతాన్ని ఆశ్రయిస్తున్నాం.

మీడియాలో ఇప్పటికీ అదే జరుగుతోంది. మొబైల్ ఫోన్‌ను చరవాణి అని, ఇంటర్నెట్‌ను అంతర్జాలం అని రాస్తున్నాయి. కేవలం ఇంగ్లీష్ వాడకూడదనే అభిప్రాయంతోనే ఇలాంటి అనువాదాలకు దిగుతున్నట్టు ఉంది తప్ప సామాన్యులకు అర్థం కావాలన్న అభిప్రాయం ఉన్నట్టు కనబడడం లేదు. పైగా, ఎక్కువమంది మెచ్చి ఆహ్వానించి వాడటం మొదలుపెట్టినప్పుడే ఇలాంటి మాటలకు సార్వజనీనత వస్తుంది. ఔటర్ రింగ్ రోడ్‌ను బాహ్య వలయ రహదారి అని అనువదించటం వల్ల ఒరిగేదేమీలేదు. ఇంకా వీలైతే 'చుట్టుదారి' లాంటి మాట అయితే జనం అర్థం చేసుకుంటారు.

సామాన్య జనం 'ఇళ్ళు కడతారు'. మీడియా వాళ్ళు మాత్రం 'గృహాలు నిర్మిస్తారు'. జనం కొత్త బట్టలు వేసుకుంటారు. కానీ మీడియా రాతల్లో మాత్రం 'నూతన వస్త్రాలు ధరిస్తారు'. అసలు ఏ మాత్రమూ ఆలోచించకుండానే మీడియాలో చాలా సందర్భాలలో 'నూతన' అని వాడుతున్నారు తప్ప జనం మాటల్లో వాడే 'కొత్త' జోలికి పోవటం లేదు. 'అనంతరం' బాగుంటుంది గాని తరువాత నచ్చదెందుకో? జనం 'ఒప్పుకుంటారు' గాని మీడియా వాళ్ళు మాత్రం 'అంగీకరిస్తారు'. 'పుట్టారు' బదులు 'జన్మించారు' అంటారు. 'వాడకం' బదులు వినియోగం అంటేనే తృప్తిగా ఉంటోంది. 'కోప్పడ్డారు' బదులు 'ఆగ్రహించారు' అని వాడాల్సిన అవసరం ఏమొచ్చింది? గెలిచారు అనటానికి బదులు విజయం సాధించారు అని, అమ్మకం బదులు విక్రయం అని, ఓడినవాళ్లను పరాజితులు అని, 'మెచ్చుకున్నారు' బదులు 'అభినందించారు' అని, ఎగతాళి బదులు అపహాస్యం అని, పుకార్లు బదులు వదంతులు అని రాయటం, చెప్పటం నిజం కాదా? మనం రాసేటప్పుడు ఆ మాట సామాన్య జనం వాడుతున్నదా, కాదా అనేది ఒక్క క్షణమైనా ఆలోచిస్తున్నామా?

తరచూ తెలుగుభాష గురించి ఆవేదన వెళ్లగక్కే ఒక ఆచార్యులవారు ఈ మధ్యనే తన అనుభవాన్ని పంచుకున్నారు. చాలా పెద్ద చికిత్సాలయానికి వెళ్ళి 'దంతవైద్యునితో కలిసేది ఉంది' అని అక్కడున్న మహిళతో అంటే ఆమె ఏగాదిగా చూసిందట. 'డెంటిస్ట్ అపాయింట్‌మెంట్ ఉంది' అన్నప్పుడు ఆమెకు అర్థమైందట. ఈ పరిస్థితికి తెలుగు వాళ్ళందరినీ సిగ్గుపడవలసిందిగా కోరతున్నారాయన. దంత వైద్యుడనే సంస్కృతం జోలికి పోకుండా, దుష్టసమాసమంటూ చాదస్తానికి పోకుండా 'పళ్ల డాక్టర్' అని అడిగి ఉంటే సరిపోయేది.

జనం నోళ్లలో నానే 'బడి'ని 'పాఠశాల' చేసి అదే రుద్దాలని చూడటం వల్ల చివరికి 'స్కూలు' స్థిరపడిపోయింది. 'పై చదువులకు' అని జనం మాట్లాడుకుంటూ ఉంటే మీడియా మాత్రం 'ఉన్నత విద్యాభ్యాసం కోసం' నుంచి దిగిరాలేదు. ఈలోగా 'హయ్యర్ స్టడీస్' అని మాట్లాడే తరం వచ్చేసింది. అతిగా ఇంగ్లీష్ వాడవద్దని చెప్పాలి తప్ప చీటికి మాటికి సంస్కృతాన్ని ఆశ్రయించటం తగ్గించుకోమని ఎవరైనా చెప్పినా సంస్కృత ప్రేమికులకు కోపమొస్తుంది. వందల ఏళ్లనాటి పరాయిభాష కంటే వేల ఏళ్ల నాటి మన సంస్కృతం మెరుగు అనేది వీళ్ళ సమాధానం.

ఒకప్పటి గ్రాంథికం నుంచి ఇప్పుడున్న స్థాయికి రావటానికి అవిశ్రాంత పోరాటం జరిపి, వ్యావహారిక భాషోద్యమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళినవాడు గిడుగు రామమూర్తి. కొంతమంది పండితులు ఆయన వాదనతో ఏకీభవించి సరళ గ్రాంథికంలో రచనలు మొదలుపెట్టారు. ఆ తరువాత పత్రికలు కూడా అదే బాట పట్టాయి. తాపీ ధర్మారావు లాంటివాళ్లు చొరవతీసుకున్నారు. శిష్టవ్యావహారికంలో రాయటం మొదలుపెట్టారు. 'వారు పరమపదంబు జెందె' నుంచి 'వారు పరమపదించారు' దాకా తీసుకురాగలిగారు. ఆ తరువాత తరాల్లో మరింత సరళమై 'వారు చనిపోయారు' దాకా రావటం చూస్తున్నాం.

గిడుగు తరువాత కూడా వ్యావహారిక భాష మీద మరింత ఆలోచన జరిగింది. 1970లలో కూడా యూనివర్సిటీల పాఠ్యగ్రంథాలు గ్రాంథికంలోనే ఉండటం మీద చర్చ మొదలైంది. ప్రభుత్వ కార్యకలాపాలు, యూనివర్సిటీ పరీక్షలు, పరిశోధనాపత్రాలు శిష్టవ్యావహారికంలో అనుమతించాలంటూ 1971లో ఆంధ్రా యూనివర్సిటీ అకడమిక్ కౌన్సిల్‌లో ప్రవేశపెట్టిన తీర్మానం ఒక చరిత్రాత్మక ఘట్టం. దీనిమీద 11 మందితో ఏర్పాటైన కమిటీ ఐదు సమావేశాలు జరిపింది. ఆంధ్ర, వేంకటేశ్వర విశ్వవిద్యాలయాల పరిధిలోని ఎనిమిది మంది, ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిధిలోని ఏడుగురు సాహిత్య, పాత్రికేయ ప్రముఖుల అభిప్రాయాలు సేకరించారు. ఆ విధంగా రూపొందించి ఇచ్చిన నివేదిక ఆధారంగా శిష్టవ్యవహారానికి ఆమోద ముద్ర పడి యాభై ఏళ్ళు గడిచాయి.

ఈ యాభై ఏళ్ళలో భాష వాడకంలో చాలా మార్పులొచ్చాయి. రచనల్లో, విద్యారంగంలో, మీడియాలో వచ్చిన మార్పులు చాలా ఉన్నాయి. అయితే, ఈ మార్పులు ఏ దిశగా వెళుతున్నాయన్నదే భాషా ప్రేమికుల ఆందోళన. తప్పులు ఎంచుకుంటూ బాధపడటం కంటే, ప్రవాహశీలమైన భాషను క్రమబద్ధం చేసి దిశానిర్దేశం చేయాలన్న ఆలోచన కూడా కొంతమంది మాటల్లో బైటపడుతోంది. ఇది వ్యక్తులతో వీలయ్యే పనికాదు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ తెలుగు ఆకాడెమీలు, తెలుగు విశ్వవిద్యాలయాలు, అధికార భాషా సంఘాలు, మీడియా అకాడెమీలు ఉన్నాయి. ప్రభుత్వాలు చొరవ తీసుకొని ఈ సంస్థల సారథ్యంలో కమిటీలు ఏర్పాటు చేయాల్సి ఉంది. తెలుగు భాష వాడకం తీరుతెన్నులను సమీక్షించి ఇప్పటి 'తెలుగు తక్కువ' తరానికి మార్గదర్శనం చేసేలా సూచనలివ్వాలి.

కృత్రిమ మేధస్సు (ఏఐ), యంత్ర అనువాదం, వాయిస్ అసిస్టెంట్లు, పాడ్‌కాస్ట్‌లు, ఓటీటీ వేదికలు, సోషల్ మీడియా, డిజిటల్ వార్తా వ్యవస్థల విస్తరణతో తెలుగు భాష వాడకం ఇంతకుముందెన్నడూ లేనంతగా పెరిగింది. అందువల్ల భవిష్యత్తులో చాలా మార్పులు వచ్చే అవకాశాలున్నాయి.

తెలుగు వాయిస్ సెర్చ్ వినియోగం పెరుగుతుంది. ఎఐ ఆధారిత వార్తా రచన

## 'సర్' నోటీసుల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి: సీఈవో

మొదటి పేజీ తరువాయి

నోటీసులకు వారం రోజుల్లో వివరణ ఇచ్చే గడువును కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. నోటీసుల జారీ, విచారణ, వివరణల నమోదు ప్రక్రియలపై జిల్లాల కలెక్టర్లతో సీఈవో సుదర్శన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.

నోమ్యాపింగ్, అనామలిస్ ఓటర్ల జాబితాను రాజకీయ పార్టీలకు ఇవ్వాలని సీఈవో తెలిపారు. నోటీసుతో పాటు సమర్పించాల్సిన డాక్యుమెంట్లపై విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌ల వివరాలను ప్రతీవారం రాజకీయ పార్టీలకు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అదనపు సీఈవో వాసం వెంకటేశ్వర్ రెడ్డి, డిప్యూటీ సీఈవో జీఎస్ చారి పాల్గొన్నారు.

## కౌశిక్‌రెడ్డిపై అభియోగాలు వెనక్కి తీసుకోవాలి: బీఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: శాసనసభ ఎథిక్స్ కమిటీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అంశంపై చర్చ జరిగింది. ఛైర్మన్ రేవూరి ప్రకాశ్‌రెడ్డి అధ్యక్షతన ఎథిక్స్ కమిటీ ఈరోజు సమావేశమైంది. ఈ భేటీలో పలు పార్టీలకు చెందిన సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డిపై చేసిన అభియోగాలు తొలగించాలని బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ సమావేశాల్లో కడియం శ్రీహరిని ఉద్దేశించి చేయి చూపించి బెదిరించారని, అసభ్య పదజాలంతో దూషించారని కౌశిక్‌రెడ్డిపై కాంగ్రెస్ సభ్యులు రెండు అభియోగాలు మోపారు.

వీడియోలో సైగలు తప్ప వాయిస్ లేదని, ఇతర సభ్యుల వ్యాఖ్యలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. వివరణ చెప్పుకోవడానికి కౌశిక్‌రెడ్డికి అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ సభ్యులు కోరారు. మరోవైపు.. సభా హుందాతనాన్ని గౌరవించాలని కాంగ్రెస్ సభ్యులు పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కావొద్దంటే కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కౌశిక్‌రెడ్డిపై అభియోగాలు వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్, భాజపా సభ్యులు ప్రతిపాదించారు. ఎథిక్స్ కమిటీలో కూడా భాజపా, బీఆర్ఎస్ కలిసే పనిచేస్తున్నాయని కాంగ్రెస్ సభ్యులు ఆరోపించారు. వచ్చే సమావేశానికి కౌశిక్‌రెడ్డి, కడియం శ్రీహరిని పిలవాలని ఎథిక్స్ కమిటీ నిర్ణయించింది.

## కూటమిది నాటే సంస్కృతి

మొదటి పేజీ తరువాయి

మంగళగిరిలోని అరణ్యారామం నందవనంలో నిర్వహించిన అశ్వత్థ నారాయణ వివాహం కార్యక్రమంలో సతీమణి పద్మజతో కలిసి ఆయన సాంప్రదాయబద్ధంగా రావి, వేప మొక్కలను నాటారు.

### ప్రకృతి సమతుల్యతకు మొక్కలు

ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ, ఆహారం, నీరు, గాలిని అందించే భూమాతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని తెలిపారు. రావి, వేప చెట్లు కలిసి పెరగడం వల్ల వందలాది జీవరాశులకు ఆవాసం ఏర్పడి జీవ వైవిధ్యం పరిరక్షణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వానికి నరకడమే తప్ప నాటే ఆలోచన రాలేదని, కూటమి ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

### అరణ్యారామం డిజైన్ల పరిశీలన

రూ.24 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న అరణ్యారామం భవన డిజైన్లను నాగబాబు పరిశీలించారు. పది నెలల్లో పనులు పూర్తి చేస్తామని అధికారులు వివరించారు. నిర్మాణంలో తొలగించిన 73 చెట్లను వేరేచోట విజయవంతంగా పునఃప్రతిష్ఠాపన చేయడాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు, ఎన్. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వరదల్లో కొట్టుకొచ్చిన 'లాకర్'..

మొదటి పేజీ తరువాయి

ధాడింగ్ జిల్లా పోలీసుల ప్రకారం.. రసువా జిల్లాలోని భోటే కోశి ప్రాంతంలో సంభవించిన వరదల్లో ఓ బ్యాంకు లాకర్ కొట్టుకువచ్చింది. అది ధాడింగ్ జిల్లాలోని నది తీరంలో ఓ చోట కనిపించింది. దానిని గుర్తించిన కొందరు స్థానికులు ఇళ్లకు తీసుకెళ్లి పగలగొట్టారు. అందులో ఉన్న నగదును తీసుకెళ్లిపోయారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు. మొత్తం 29 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు రూ.50లక్షల నగదును (భారత కరెన్సీలో) స్వాధీనం చేసుకున్నారు.

## గిరిజన ప్రాంతంలో ఉద్యోగాలన్నీ వారికే చెందేలా జీవో తెస్తాం: చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

అందరికీ ఆమోదయోగ్యమైన జీవోను మళ్లీ తీసుకువస్తామని హామీ ఇస్తున్నా. వీలైనంత త్వరగా అన్ని గ్రామాలకు రోడ్లు వేసేలా చర్యలు తీసుకుంటాం. అరకు కాఫీకి ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చాం. ఏజెన్సీ ప్రజ

## మైసూర్ బొండాలు తిని 61 మంది విద్యార్థులకు అస్వస్థత



కోరుకొండ: తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం దోసకాయలపల్లి సమీపంలోని ఓ విద్యాసంస్థలో 61 మంది హాస్టల్ విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఒకే ఆవరణలోని పాఠశాల, జూనియర్ కళాశాలల్లో సుమారు 500 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇదే ఆవరణలో హాస్టల్ విద్యార్థులు 172 మంది ఉన్నారు. వీరందరూ శుక్రవారం ఉదయం మైసూరు బొండాలు తిన్నారు. కాసేపటికి కొంతమంది విద్యార్థులకు కడుపునొప్పి వచ్చింది. మధ్యాహ్నం యథావిధిగా భోజనం చేశారు. ఆ తర్వాత 20 మంది విద్యార్థులకు విరోచనాలు, వాంతులు అవడంతో స్థానికంగా ఉన్న పీహెచ్‌సీలో చికిత్స అందించారు.

సుమారు 40 మంది విద్యార్థులకు ఇవే లక్షణాలు కనబడటంతో రాత్రంతా వైద్య సేవలు అందించారు. అర్ధరాత్రి సమయంలో ఒక విద్యార్థినికి రక్తపు విరోచనం కావడంతో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరో ముగ్గురు విద్యార్థులకు దోసకాయపల్లి పీహెచ్‌సీలో చికిత్స అందించారు. జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిణి పి.కోమలి ఆధ్వర్యంలో వైద్యాధికారులను, సిబ్బందిని నియమించి ఆవరణలోనే వైద్య పరీక్షలు నిర్వహించారు. పలువురికి చికిత్స అందించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని కోమలి వెల్లడించారు.

## అది ఆత్మకథనా.. కల్పిత గాథనా:

మొదటి పేజీ తరువాయి

"సోనియాగాంధీ (రాశీఅఖు +ఖుఅస్త్రుఅ) రాసిన పుస్తకం ఆత్మకథనా లేక కల్పితగాథనా అనేది రచయిత్రి, ప్రచురణకర్త తేల్చుకోవాల్సిన విషయం. ఆత్మకథగా పేర్కొన్న పుస్తకం కల్పిత కథ అయితే.. ప్రచురించడానికి ముందు పబ్లిషర్ దానిని తప్పక పరిశీలిస్తారు. ఆత్మకథ పేరిట మీరు రాజకీయం చేయాలని చూస్తే.. కచ్చితంగా ప్రశ్నలు వస్తాయి. ఈ పుస్తకం విడుదల విషయంలో కాంగ్రెస్ నేతలు అల్లుతోన్న స్టోరీలు విడ్డూరంగా ఉన్నాయి" అని భాజపా కౌంటర్ ఇచ్చింది.

ఇవన్నీ దిమాగీ నక్సల్స్ మారువేషాలే!

పుస్తకంలో ఎడిటోరియల్ మార్పులకు రచయిత్రి తిరస్కరించినందునే సోనియా ఆత్మకథను ప్రచురించకూడదని తాము నిర్ణయించుకున్నామని వచ్చిన వార్తలు అవాస్తవమని పెంగ్విన్ సంస్థ వెల్లడించిన సంగతి తెలిసిందే. ప్రచురణకు తాము ఆసక్తిగానే ఉన్నా.. సమాచార వాస్తవ నిర్ధరణకు సూచనలు చేయడం తమ హక్కు అని పేర్కొంది. మోదీ ప్రభుత్వ హయాంలో భారత భూభాగాలను చైనా ఆక్రమించడం, ఆరెస్సెస్ తదితర అంశాలపై మార్పులు చేయడానికి సోనియా అంగీకరించకపోవడంతోనే పుస్తక ప్రచురణకు పెంగ్విన్ వెనకడుగు వేసిందని కాంగ్రెస్ (జశీఅస్త్రతీవంం) ఆరోపిస్తోంది.

## ప్రధాని పర్యటన.. తాష్కెంట్‌లో భారత జాతీయ జెండా రెపరెపలు

మొదటి పేజీ తరువాయి

ప్రధాని నరేంద్ర మోదీ నాలుగు రోజుల విదేశీ పర్యటనలో భాగంగా ఉజ్బెకిస్థాన్, కిర్గిస్థాన్‌లకు బయల్దేరారు. ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 1 వరకు సాగే ఈ పర్యటనలో ఇరు దేశాలతో ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంతో పాటు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై చర్చలు జరగనున్నాయి.

### తాష్కెంట్‌లో ఘన స్వాగతానికి ఏర్పాట్లు

మోదీ పర్యటన నేపథ్యంలో ఉజ్బెకిస్థాన్ రాజధాని తాష్కెంట్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నగరంలోని ప్రముఖ భవనాలు, ప్రాంతాల్లో భారత్–ఉజ్బెకిస్థాన్ స్నేహానికి ప్రతీకగా భారత జాతీయ పతాకాన్ని ప్రదర్శించారు. ఓ భవనంపై భారీగా త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

### ద్వైపాక్షిక బంధంపై దృష్టి

భారత్, ఉజ్బెకిస్థాన్ మధ్య రాజకీయ, ఆర్థిక, రక్షణ, వాణిజ్య, సాంకేతిక రంగాల్లో సహకారం కొనసాగుతోంది. మోదీ పర్యటన సందర్భంగా ఈ సంబంధాలను మరింత విస్తరించే అంశాలపై ఇరు దేశాల నాయకులు చర్చించే అవకాశం ఉంది. వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ టెక్నాలజీ, ఇంధనం, ఆరోగ్యం, విద్య, రక్షణ సహకారం వంటి అంశాలు చర్చల్లో ప్రాధాన్యం పొందనున్నాయి.

### ఉజ్బెకిస్థాన్ తర్వాత కిర్గిస్థాన్

ఉజ్బెకిస్థాన్ పర్యటన అనంతరం మోదీ కిర్గిస్థాన్‌కు వెళ్లనున్నారు. అక్కడ కూడా దేశాధినేతలతో సమావేశమై భారత్–కిర్గిస్థాన్ సంబంధాలపై చర్చించనున్నారు. మధ్య ఆసియా దేశాలతో భారత్ సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో ఈ పర్యటన కీలకంగా మారనుంది.

### మధ్య ఆసియాకు వ్యూహాత్మక ప్రాధాన్యం

మధ్య ఆసియా ప్రాంతం భారత్‌కు వాణిజ్యం, ఇంధన భద్రత, కనెక్టివిటీ, ఉగ్రవాద వ్యతిరేక సహకారం వంటి అంశాల్లో వ్యూహాత్మకంగా కీలకం. ఈ నేపథ్యంలో మోదీ పర్యటన ద్వారా భారత్–మధ్య ఆసియా సంబంధాలకు మరింత ఊతం లభిస్తుందని భావిస్తున్నారు.

లకు ఆదాయం అరకు కాఫీ, మిరియాల నుంచి వస్తోంది?ణ్ణ అని సీఎం తెలిపారు.

## ఏపీ వాణిజ్య పన్నుల శాఖలో ముగ్గురు అధికారుల డిస్మిస్

మొదటి పేజీ తరువాయి

వాణిజ్య పన్నుల శాఖ విజయవాడ–1 డివిజన్, జాయింట్ కమిషనర్ (రాష్ట్ర పన్నులు) కార్యాలయంలోని ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేసిన సమయంలో 2023లో ఈ అధికారుల అవినీతి బయటపడింది. వీరిని ఉద్యోగాల నుంచి డిస్మిస్ చేస్తూ రెవెన్యూ విజిలెన్స్ శాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

## సెప్టెంబర్ 6న చలో హైదరాబాద్: ఉద్యోగుల జేఏసీ

మొదటి పేజీ తరువాయి

ఆ రోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉద్యోగులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి.. మధ్యాహ్నం సమయంలో కార్యాలయాల ముందు నిరసనల్లో పాల్గొనాలని జేఏసీ పిలుపునిచ్చింది. హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో భారీగా ఉద్యోగుల సంకల్ప సభ నిర్వహించనున్నట్లు జేఏసీ ప్రకటించింది.

## మెడకు కరెంట్ వైర్ బిగించి.. ప్రియుడితో కలిసి భర్త హత్య



అన్నమయ్య: అన్నమయ్య జిల్లాలో ఇటీవల జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. వివాహేతర సంబంధానికి భర్త బాలకృష్ణ అడ్డొస్తున్నాడని.. ప్రియుడు రఫీతో కలిసి భార్య హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ మేరకు డీఎస్పీ కృష్ణమోహన్ వివరాలు వెల్లడించారు. ఈ నెల 9న రామాపురం మండలం నీలకంఠరావుపేటలో బాలకృష్ణ హత్యకు గురయ్యాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాలకృష్ణ భార్య చిన్నక్కను విచారించగా ఆమె నిజం ఒప్పుకొంది. పొలానికి వెళ్లిన బాలకృష్ణ మెడకు కరెంట్ వైరు బిగించి హత్య చేసినట్లు విచారణలో తేలింది. అనంతరం మృతదేహాన్ని సంచిలో మూటకట్టి వ్యవసాయ బావిలో పడేశారు.

# ఆలయ అభివృద్ధికి అన్ని వర్గాలు సహకరించాలి..

**●అన్ని వర్గాల అభిప్రాయాలను తీసుకుంటాం..**
**●పెరుగుతున్న జనాభా కు అనుకూలంగా సౌకర్యాలు..**
**●గోదావరి పుష్కరాలకు మరో 40కోట్ల రూపాయలు..**
**●రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..**

జన సముద్రంజగిత్యాల జిల్లా ఆగస్టు 29





ధర్మపురి క్షేత్రంలోని ఉగ్ర నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని, ఆలయ అభివృద్ధిలో భాగంగా అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలు తీసుకొని అమలు చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.
ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉన్న ఉగ్ర నరసింహ స్వామి దేవాలయం పునర్ నిర్మాణంపై సమీక్ష సమావేశం శనివారం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రజాభిప్రాయ సేకరణ, సమీక్ష సమావేశం నిర్వహించారు.
సమావేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జగిత్యాల జిల్లా గంధ్రాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, జగిత్యాల అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ధర్మపురి ఆలయ ఈవో శ్రీనివాస్ తో పాటు ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు, ధర్మపురి పేద బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న అన్ని ఆలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు నిధులు కేటాయించాలని అన్నారు.
బాసర, కాళేశ్వరం, భద్రాచలంతో ధర్మపురి క్షేత్రం అభివృద్ధికి ముఖ్యమంత్రి గారు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఆగమ శాస్త్రం ప్రకారం ధర్మపురిలోని ఉగ్ర నరసింహ స్వామి ఆలయాన్ని పునర్నిర్మాణం చేస్తామని తెలిపారు.
పునర్ నిర్మాణం కోరకు ప్రభుత్వం రూ.10కోట్లు కేటాయించినట్లు మంత్రి వివరించారు. ధర్మపురి లోని యోగ నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కేంద్రం పరిధిలో ఉన్న నేపథ్యంలో మొదట ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణం చేస్తున్నట్లు మంత్రి వివరించారు.
ధర్మపురి అగ్రహారం బ్రాహ్మణులు, వేద పండితులతో పాటు పట్టణ ప్రజల అభిప్రాయాలను తీసుకొని ముందుకు సాగుతామని ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా ఆలయాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు.
గోదావరి పుష్కరాలకు ధర్మపురి నియోజకవర్గానికి ఇప్పటికీ ప్రభుత్వం రూ. 117 కోట్లు కేటాయించింది మంత్రి తెలిపారు. రూ. 40 కోట్లు బైపాస్ రోడ్లు, పుష్కర ఘాట్ల నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులు విడుదల కానున్నయని మంత్రి తెలిపారు.
దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ ధర్మపురి లోని ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్ నిర్మాణం రూ.10 కోట్లతో చేపడుతున్నట్లు వివరించారు. ప్రస్తుతం ఉన్న యోగా నరసింహ స్వామి ఆలయ ప్రతిష్టకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. స్థపతి ప్రసాద్ ఈ సందర్భంగా పునర్నిర్మాణ వివరాలను వివరించారు.

# సెప్టెంబర్ 12న లోక్ అదాలత్

**●జిల్లా సెషన్స్ జడ్జ్ ఆర్. సుదర్శన్ వెల్లడి**




సెప్టెంబర్ 12వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో రాజీ అయ్యే అవకాశం ఉన్న కేసులతో పరిష్కరించే వీలున్న కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవాలని డిస్టిక్ సెషన్స్ జడ్జ్ ఆర్. సుదర్శన్ అన్నారు.
సిద్దిపేట జిల్లా కోర్టు లో జిల్లా సెషన్స్ జడ్జి ఆర్ సుదర్శన్ జిల్లా అదనపు న్యాయమూర్తి జయప్రసాద్, జిల్లా న్యాయ సేవ సాధికార సంస్థ కార్యదర్శి సౌజన్యతో కలిసి శనివారం ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడుతూ, సెప్టెంబర్ 12వ తేదీన జిల్లా కోర్టుతో పాటు సిద్దిపేట జిల్లా లోని దుబ్బాక గజ్వేల్, చేర్యాల, హుస్నాబాద్ లో గల కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజీ ద్వారా పరిష్కరించదగ్గ కేసులను పరిష్కరించడం జరుగుతుంది. కాబట్టి కక్షిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ సంవత్సరం మార్చి నెలలో నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా 756 కేసులు పరిష్కరించడం జరిగిందని. వాటిలో మోటార్ వాహనాల సంబంధించిన కేసులో 92 లక్షల 26 వేల నష్టపరిహారం ఇప్పించడం జరిగిందని బ్యాంకు కేసులకు సంబంధించి 30 లక్షల 32 వేల రూపాయలు సెటిల్ చేయడం జరిగిందని అన్నారు. జూన్ లో జరిగిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా 814 కేసులు పరిష్కారమయ్యాయని వీటిలో మోటర్ వాహనాలకు సంబంధించిన కేసులో 78 లక్షల 65000 రూపాయల నష్టపరిహారం ఇప్పించడం జరిగిందని, బ్యాంకు కేసులకు సంబంధించి 5 లక్షల 77 వేల రూపాయల సెటిల్మెంట్ చేయడం జరిగిందని తెలిపారు. ఇవే కాకుండా జిల్లా న్యాయ సేవ సాధికార సంస్థ ద్వారా పోక్సో కేసులలో బాధితులకు 25 లక్షల రూపాయల అవార్డు కాగా 4 లక్షల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు.
సెప్టెంబర్ 12వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ద్వారా పరిష్కరించేందుకు 1776 కేసులను గుర్తించడం జరిగిందని వాటిలో 518 మందికి ఇప్పటికే నోటీసులు జారీ చేయడం జరిగిందని, చెక్ బౌన్స్ సంబంధించిన 1323 కేసులను గుర్తించి నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. కావున సెప్టెంబర్ 12వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో పరిష్కరించే వీలున్న కేసుల కు సంబంధించిన కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని ఈ సందర్భంగా జిల్లా సెషన్స్ జడ్జి సూచించారు.

## పూర్ణకుంభంతో శ్రీ పశుపతినాథ్ ఆలయానికి మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఘన స్వాగతం

**●మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వేద ఆశీర్వచనాలు : శివ శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి**

ఎల్కతుర్తి ఆగస్టు 29(జనసముద్రం)






తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం హనుమకొండ ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్‌లోని శ్రీ పశు పతినాథ దేవస్థానాన్ని సందర్శించారు. ఆలయానికి చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆలయ అర్చకులు శివశ్రీ సదా నిరంజన్ సిద్ధాంతి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. వేద మంత్రోచ్చారణల మధ్య మంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి దర్శనానికి తీసుకెళ్లారు.అనంతరం శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు శ్రీ పశుపతినాథ స్వామివారికి ప్రత్యేక అర్చన, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజల అనంతరం మంత్రికి తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనాలు అందించారు.ఈ సందర్భంగా శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ప్రజల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషికి శ్రీ పశుపతినాథ స్వామివారి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని, మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు సేవ చేయాలని వేద ఆశీర్వచనాలు అందించారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ పశుపతినాథ స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, చెరువులు, కుంటలు నిండాలని, రైతులకు సాగునీరు సమృద్ధిగా అందాలని ఆకాంక్షించారు.పాడిపంటలు సమృద్ధిగా పండి రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.రాష్ట్రంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని, అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవించాలని మంత్రి ఆకాంక్షించారు. శ్రీ పశు పతినాథ స్వామివారి దర్శనం చేసుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రికి దేవస్థానం విశిష్టత, స్వామివారి ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు మంత్రిని సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భవనారుషి, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ల తుది గడు వు ఆగస్టు 31

**●అర్హులను అధికారులే గుర్తించాలి**
**●గడువు మీరిన తరవాత**
**●దరఖాస్తులు వస్తే పంచాయితీ కార్యదర్శులపై చర్యలు**

జన సముద్రం న్యూస్, కోహెడ, ఆగస్టు 29:
(కోహెడ ప్రసాదరావు)

చేయూత పెన్షన్ల దరఖాస్తులకు ఆగస్టు 31లో తుది గడవుస్తోందని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి సి. రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సిద్ధిపేట జిల్లాలోని అర్హులైన వితంతువులు ఒంటరి మహిళలు వికలాంగులు


పత్రికా ప్రకటన

చేనేత కార్మికులు గీతా కార్మికులు పైలేరియా అలాగే డయాలసిస్ వ్యాధిగ్రస్తులు చేయూత పథకం కింద ఈ నెల 31 లోగా దరఖాస్తులు సమర్పి ంచుకోవాలని ఆయన కోరారు. అలాగే మునిసిపాలిటీలలో వార్డ్ ఆఫీసర్లు గ్రామాలలో పంచాయితీ కార్యదర్శులు తమ పరిధిలోని అర్హులైన వారిని గుర్తించి దరఖాస్తు చేశారో లేదో విచారించాలని ఒకవేళ దరఖాస్తు చేయని వారిని నుండి దరఖాస్తులు స్వీకరించి ఆన్లైన్ సెట్లో నమోదు చేయించాలని స్పష్టం చేశారు. గడువు మీరిన తర్వాత అర్హులైన వారి నుండి జిల్లా కేంద్రముకు దరఖాస్తులు వస్తే దానికి వార్డు ఆఫీసర్లు గ్రామపంచాయతీ కార్యదర్శులు బాధ్యత వహించాల్సి ఉంటుందని, శాఖపరమైన చర్యలు వారిపై తప్పవని ఆయన హెచ్చరించారు.
అందువల్ల సదరు అధికారులు పెన్షన్ల విషయమై జాగ్రత్తతో వ్యవహరించాలని సూచించారు.
ఎంపీడీవోలు, గ్రామ సమైక్య సంఘం అధ్యక్షులు, వార్డ్ ఆఫీసర్లు, పంచాయితీ కార్యదర్శులు పెన్షన్ల విషయములో అర్హులైన గుర్తించి దరఖాస్తు చేసుకునే విధంగా చూడాలని కోరారు.

## రైతు బీమాను కొనసాగించాలి మంత్రి పొన్నం ప్రభాకర్ కు

**●రైతు కుటుంబాలకు భరోసాగా రైతు భీమా : హింగే భాస్కర్**

ఎల్కతుర్తి, ఆగస్టు 29(జనసముద్రం)



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ కలిసి రైతు బీమా పథకంపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైతు బీమా పథకంపై రైతుల్లో నెలకొన్న ఆందోళనలు, అనుమానాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రైతు కుటుంబాలకు ఎంతో భరోసాగా ఉన్న రైతు బీమా పథకాన్ని ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించాలని కోరారు.పథకానికి సంబంధించి రైతుల్లో నెలకొన్న సందేహాలను ప్రభుత్వం వెంటనే నివృత్తి చేసి స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.రైతు కుటుంబానికి ప్రధాన ఆధారమైన వ్యక్తి అనుకోని పరిస్థితుల్లో మరణించినప్పుడు ఆ కుటుంబానికి రైతు బీమా ఆర్థికంగా ఎంతో అండగా నిలుస్తుందని హింగే భాస్కర్ పేర్కొన్నారు. రైతు కుటుంబాలకు రక్షణగా నిలిచే ఈ పథకం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు."రైతు బీమా అనేది రైతు కుటుంబాలకు కేవలం ఒక పథకం కాదు.. ఆపద సమయంలో ఆ కుటుంబానికి అండగా నిలిచే రక్షణ కవచం. రైతుల ఆందోళనను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, రైతు బీమాను నిరంతరాయంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలి" అని హింగే భాస్కర్ కోరారు.రైతుల సమస్యను ముఖ్యమంత్రి, సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి రైతు బీమా పథకంపై స్పష్టత కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను తెలంగాణ రైతు రక్షణ సమితి తరపున విజ్ఞప్తి చేశారు. రైతు కుటుంబాలకు భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## శ్రీ పశుపతినాథ స్వామిని దర్శించుకున్న ఏసీపీ ప్రశాంత్ రెడ్డి

**●ఉన్నత పదవులు అధిరోహించాలి: సదానిరంజన్ సిద్ధాంతి**

ఎల్కతుర్తి ఆగస్టు 29(జనసముద్రం)



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్‌లోని ప్రసిద్ధ శ్రీ పశుపతినాథ దేవస్థానాన్ని ఏసీపీ ప్రశాంత్ రెడ్డి శనివారం సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సదా నిరంజన్ సిద్ధాంతి ఆధ్వర్యంలో ఆయనకు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు.స్వామివారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు ఏసీపీ ప్రశాంత్ రెడ్డికి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వచనాలు తెలిపారు. ఈ సందర్భంగా సదా నిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ.. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసేవలో ముందుకు సాగుతున్న ఏసీపీ ప్రశాంత్ రెడ్డి సేవలను అభినందించారు.ప్రజలతో ఆయనకు ఉన్న సాన్నిహిత్యం, ఆత్మీయ అనుబంధం అభినందనీయమన్నారు.పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు భరోసా కల్పించేందుకు ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రజల పట్ల బాధ్యతతో, అంకితభావంతో పనిచేస్తూ పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు మంచి పేరు తీసుకువస్తున్నారని కొనియాడారు.ఏసీపీ ప్రశాంత్ రెడ్డి భవిష్యత్తులో ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని శ్రీ పశుపతినాథ స్వామివారిని ప్రార్థించినట్లు సదా నిరంజన్ సిద్ధాంతి తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఏసీపీ ప్రశాంత్ రెడ్డి ఆలయ విశిష్టత, స్వామివారి పూజా కార్యక్రమాల గురించి అర్చకులను అడిగి తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు అందుతున్న సౌకర్యాలపై కూడా వివరాలు తెలుసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ భవనారుషి, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా ఎంపికలు సెప్టెంబర్ 9న

ఎల్కతుర్తి ఆగస్టు 29 (జనసముద్రం)



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎంఈఓ చదువుల సత్యనారాయణ ఆదేశాల మేరకు మండల సెక్రటరీ ఎం. ధనలక్ష్మి అధ్యక్షతన ఎస్‌జీఎఫ్ సమావేశం కార్మెల్ కాన్వెంట్ హైస్కూల్‌లో నిర్వహించారు.మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన పీడీలు, పీఈటీలు సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా మండల స్థాయిలో నిర్వహించనున్న అండర్-14, అండర్-17 బాలబాలికల కబడ్డీ, కోకో క్రీడలకు సంబంధించి సెలక్షన్స్ నిర్వహించాలని నిర్ణయించారు. సెప్టెంబర్ 9న కార్మెల్ కాన్వెంట్ హైస్కూల్‌లో మండల స్థాయి క్రీడా ఎంపికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.క్రీడాకారులు ఉదయం 9 గంటలలోపు సెలక్షన్స్ వేదిక వద్ద రిపోర్ట్ చేయాలని ఎస్‌జీఎఫ్ సెక్రటరీ ఎం. ధనలక్ష్మి సూచించారు. సెలక్షన్స్‌కు హాజరయ్యే విద్యార్థులు తప్పనిసరిగా ఆధార్ నంబర్, పాన్ నంబర్ వెంట తీసుకురావాలని తెలిపారు.క్రీడల్లో ప్రతిభ కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. సమావేశంలో పీడీలు, పీఈటీలు బి. సుధాకర్, జి. శ్రీకాంత్, ఆర్. ఉదయ్, కె. తిరుపతి, సిహెచ్. పూర్ణిమ, టి. రాములు, జి. ప్రేమ ప్రసాద్‌రావు, ఎం. ఉషారాణి, ప్రభావతి, బి. స్వరూప, బి. కిరణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ హవీలా

జన సముద్రం న్యూస్ ఆగస్టు 29
బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.



తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని తెలుగు భాష గొప్పతనాన్ని భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భద్రాచలం డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ హవీలా అన్నారు.
శనివారం నాడు తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో తెలుగు వ్యవహారిక భాషా ఉద్యమకర్త గిడుగు రామ్మూర్తి పంతులు గారి చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆమె మాట్లాడుతూ తెలుగు భాషను నిత్యజీవితంలో విరివిగా ఉపయోగిస్తూ దాని పరిరక్షణకు పాటుపడాలని ఆమె అన్నారు.
గిడుగు రామ్మూర్తి జీవితం మొత్తం తెలుగు భాష సాహిత్యానికి అంకితం చేశారని, నాటివారి స్ఫూర్తి నేడు మనకు మార్గదర్శకమని ఆమె పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీను, బాటనీ విభాగాధిపతి డాక్టర్ నాగ సమీరా, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సవాళ్లను స్వీకరించి ఉన్నత లక్ష్యాలను సాధించాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 29, 2026:**






విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా స్వీకరించి, సరైన మార్గంలో పయనిస్తూ తమ లక్ష్యాలను సాధించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడి పేటలో గల కేంద్రీయ విద్యాలయంలో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలకు మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ గతంతో పోల్చితే కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థుల సంఖ్య దాదాపు రెట్టింపు కావడం సంతోషంగా ఉందని, ప్రస్తుతం 600 మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. వివిధ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక నేపథ్యాలకు చెందిన విద్యార్థులు ఒకే వేదికపై కలిసి చదువుకోవడం, పరస్పరం నేర్చుకోవడం వల్ల వారి వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. పాఠ్యాంశాలతో పాటు క్రీడలు, సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా విద్యార్థులలో సమగ్ర వ్యక్తిత్వం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పాఠశాల జీవితం భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లకు విద్యార్థులను సిద్ధం చేసే వేదిక అని తెలిపారు. జీవితంలో లక్ష్యాలను సాధించడం కొరకు సరైన మార్గంలో పయనించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. విద్యతో పాటు సంగీతం, నృత్యం, క్రీడలు, చిత్రలేఖనం, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి వివిధ రంగాలలో పాల్గొనడం ద్వారా సమగ్ర వ్యక్తిత్వం రూపుదిద్దుకుంటుందని తెలిపారు.

మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయాలలో చిన్న వయసు నుంచే విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం అభినందనీయమని, జీవితంలోని ప్రతి రంగంలోనూ నాయకత్వ లక్షణాలు అవసరమని తెలిపారు. 5--6 సంవత్సరాల వయసు నుండి పిల్లలలో నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత, క్రమశిక్షణ, బాధ్యతాయుత భావనలను పెంపొందించాలని తెలిపారు. కేంద్ర విద్యాలయాల విధానం దేశవ్యాప్తంగా విద్యార్థులకు బహుభాషా, బహుసాంస్కృతిక, బహుప్రాంతీయ వాతావరణాన్ని కల్పిస్తుందని, కుల, మత, ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు, సహాయక వాతావరణాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. విద్య కేవలం పాఠ్యాంశాలకు మాత్రమే పరిమితం కాకూడదని, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ద్వారా విద్యార్థులను సంపూర్ణ వ్యక్తిత్వం కలిగిన పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి కుటుంబంతో పాటు గ్రామం, మండలం, నియోజకవర్గం, జిల్లా, దేశ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను మంచి విద్యాసంస్థలలో చదివిస్తున్నారని, విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి,

**•తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 29, 2026:**





ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఈ.ఆర్.ఓ లు, ఎ.ఈ.ఆర్.ఓ. లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో నోటీసుల జారీ, పరిష్కార చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, మాట్లాడుతూ నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలని, ఫిర్యాదులు, అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులో విచారణ చేపట్టాలని, సంబంధిత రికార్డుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. నోటీసుల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందజేయాలని, నోటీసులు అందజేసిన రోజు నుండి 7 రోజుల గడువు పూర్తయిన అనంతరం విచారణ నిర్వహించాలని సూచించారు. అనామలీస్/నో మ్యాపింగ్ జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందుబాటులో ఉంచాలని, సంబంధిత వ్యక్తులు క్లెయిమ్స్, అభ్యంతరాల సందర్భంగా సమర్పించాల్సిన పత్రాలు, ఆధారాలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రస్తుత స్థితిని రోజువారీ ప్రాతిపదికన నోటీస్ బోర్డుపై నవీకరించాలని, ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ, నిర్దేశిత గడువులో పనులను పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిష్కార ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ కొరకు నియమించిన ఎ.ఈ.ఆర్.ఓ. లకు అవసరమైన శిక్షణ అందించాలని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో అనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించి 1 లక్ష 70 వేల 967 నోటీసుల జనరేట్ చేయబడి 32 వేల 183 నోటీసులు జారీ చేసి యాప్ లో వివరాలు నవీకరించడం జరిగిందని తెలిపారు. 394 నోటీసుల హియరింగ్ ప్రక్రియ పూర్తి చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రక్రియ నిర్వహించి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, అన్ని మండలాల తహసిల్దార్లు, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 29, 2026:**





ప్రజా ఆరోగ్యం, సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ అన్నారు. శనివారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం ప్రతిమ ఆసుపత్రి యాజమాన్యం సౌజన్యంతో ఏర్పాటు చేసిన అంబులెన్స్ ను మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు, లక్షెట్టిపేట మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ అంజలి, వైస్ చైర్ పర్సన్ రాజేశ్వరి, సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీనివాస్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ లక్షెట్టిపేట మండల కేంద్రం నుండి అత్యవసర వైద్య సేవల నిమిత్తం వెంటిలేటర్ సౌకర్యం కలిగిన అంబులెన్స్ ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. సామాజిక ఆసుపత్రిలో ప్రజలకు అవసరమైన వైద్యులు, సిబ్బంది, వైద్య సేవలను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం అంబులెన్స్ ఏర్పాటు కొరకు కరీంనగర్ లోని ప్రతిమ ఆసుపత్రి యాజమాన్యం రామచందర్ రావు వాహనాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అనేక చర్యలు చేపడుతుందని, ఈ క్రమంలో జిల్లాలో చేపట్టిన చర్యలతో మంచిర్యాల జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు రాజీవ్ గాంధీ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. లక్షెట్టిపేట, దండేపల్లి మండలాల ప్రజలకు అత్యవసర వైద్య సేవలను నిమిత్తం అంబులెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ప్రజలకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఆసుపత్రి వైద్యులు, ప్రతిమ ఆసుపత్రి ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు.

**జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 29.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , పినపాక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. జాతీయ క్రీడా దినోత్సవం లో ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళి అర్పించారు. మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో అవసరమన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా క్రమశిక్షణ, సమయపాలన, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే మనస్తత్వం పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థులు ఉత్సాహంగా వివిధ క్రీడా పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విజేతలకు ఉపాధ్యాయులు బహుమతులు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి , ఫిజికల్ డైరెక్టర్ వరలక్ష్మి , ఉపాధ్యాయులు రాంబాబు, రవి పాల్గొన్నారు.

# బి టి పి ఎస్ బూడిద ప్రజల పాలిట శాపం....?

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 29.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం – మణుగూరు మండలాల సరిహద్దులో నిర్మించిన బిటిపిఎస్ మొదలైన ప్రారంభ రోజుల్లో పరిసర గ్రామ ప్రజల మనసుల్లో ఎన్నో ఆశలతో, ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందనే కోరికతో, భూమిని త్యాగం చేసిన రైతు కుటుంబాల్లో ఉద్యోగ ఆశలతో తమ జీవితాన్ని సుస్థిరం చేసుకోవాలని కోరికలతో మొదలైంది. కానీ నేడు బి టి పి ఎస్ అనే పరిశ్రమ వారి పాలిట విషపు వలయంగా, కాలుష్యమైన దైనందిన జీవితాన్ని ప్రసాదంగా అందించింది. అనేకమార్లు ఉన్నతాధికారులతో, వాతావరణ కాలుష్య మండలి కమిటీకి ప్రభావిత గ్రామ ప్రజలు ,యువత ఫిర్యాదు చేయడం జరిగింది. పొల్యూషన్ బోర్డుకు కాలుష్యంపై ఫిర్యాదు చేయగా దానికి స్పందనగా పొల్యూషన్ బోర్డు హైదరాబాద్లో ప్రత్యేక సమావేశం నిర్వహించింది. ఆ సమావేశంలో పొల్యూషన్ బోర్డు వారే బి టి పి ఎస్ సీఈవో బిచ్చన్న నాయక్ కి కాలుష్య స్థాయిలు భయంకరంగా, ప్రమాదకరంగా ఉన్నాయని స్పష్టంగా తెలిపారు. దానికి సీఈఓ "రెండు నెలల్లో కాలుష్యాన్ని అదుపులోకి తెస్తాం" అని హామీ ఇచ్చారు. కొన్ని రోజులు కాలుష్యం తగ్గినట్టు అనిపించినా, ఇటీవలి రోజుల్లో కాలుష్యం ఇంతకుముందు కంటే కూడా భారీగా పెరిగిపోతోంది. పొల్యూషన్ బోర్డు హెచ్చరించినా, సీఈఓ హామీ ఇచ్చినా ఫలితం శూన్యం. ఇక పరిసర ప్రభావిత గ్రామాల్లోని ప్రజలు యువత మరింత చైతన్యంతో ఉంటే తప్ప ఈ పరిస్థితుల్లో మార్పు రాదని, ఈ పరిస్థితిపై ఏం చేయగలమో అందరం కలిసి ఆలోచించాలని తదుపరి కార్యాచరణ కోసం అందరి అభిప్రాయాలు తెలుసుకోవాలని దృఢ నిశ్చయంతో, భవిష్యత్తు తరాల కైనా కాలుష్య రహితమైన వాతావరణాన్ని అందించే ఉద్దేశంతో త్వరలో ప్రభావిత ప్రాంతాల ప్రజలు యువత ఒక కార్యాచరణను సిద్ధం చేసుకోబోతున్నట్లు తెలిసింది. ప్రజల కష్టాలను తెలుసుకొని పరిశ్రమ అధికారులు మేల్కొని తప్పులను సరిదిద్దుకుంటారో లేదో వేచి చూడాలి మరి.

# తెలుగు తేనెలొలికే భాష.. తరతరాలకు అందిద్దాం : ప్రముఖ కవి ఎర్రప్రగడ రామ్మూర్తి.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 29.**



తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ప్రముఖ కవి, ప్రముఖ పత్రికల కాలమిస్ట్ ఎర్రప్రగడ రామ్మూర్తి పినపాక నందు స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. తెలుగు భాషకు గొప్ప చరిత్ర, సాహిత్య సంపద, సంస్కృతి, సంప్రదాయాలు ఉన్నాయని, వాటిని భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ప్రస్తుత కాలంలో ఇతర భాషల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో తెలుగు భాష ప్రాధాన్యతను తగ్గించకుండా నిత్య జీవితంలో విరివిగా ఉపయోగించాలని కోరారు. ఇంటి నుంచి పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలు, సామాజిక కార్యక్రమాల వరకు సాధ్యమైనంత ఎక్కువగా తెలుగులో మాట్లాడటం, రాయడం ,అలవాటు చేసుకోవాలని సూచించారు. పిల్లలకు చిన్ననాటి నుంచే తెలుగు భాషపై ఆసక్తి, అభిమానం కలిగించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. తెలుగు సాహిత్యాన్ని చదవడం, కవులు, రచయితల రచనలను పరిచయం చేసుకోవడం ద్వారా భాషపై అవగాహన మరింత పెరుగుతుందని చెప్పారు. భాషను కాపాడటం అంటే కేవలం మాట్లాడటం మాత్రమే కాదని, తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, సాహిత్యాన్ని కూడా పరిరక్షించడమేనని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా భావించి తెలుగు భాష పరిరక్షణకు కృషి చేస్తే భావితరాలకు మన భాషను మరింత గొప్పగా అందించగలమని ఎర్రప్రగడ రామ్మూర్తి అన్నారు.

# జలసిరి, ఇందిరమ్మ ఇండ్ల పనులు పకడ్బందీగా చేపట్టాలి,





**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 29, 2026:**

ప్రభుత్వం చేపట్టిన జలసిరి, ఇందిరమ్మ ఇండ్ల పనులు పకడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని జైపూర్ మండలం కుందారం గ్రామ పంచాయతీలో జలసిరి కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న పంట కుంట పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ భూగర్భ నీటిమట్టాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన జలసిరి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పంట కుంట పనులలో పాటించాల్సిన జాగ్రత్తలు, పనుల పురోగతి అంశాలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలోని వివిధ రిజిస్టర్లు, రికార్డులతో పాటు ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణ తీరును పరిశీలించి, ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన వ్యక్తులు సంబంధిత స్థాయి అధికారులను సంప్రదించి అవసరమైన వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఎ.పి.ఓ., పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, టి.ఎ., క్షేత్రస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై అశ్వరావుపేట మరియు టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్త దాడి

**జనసముద్రంన్యూస్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట వేదాంతపురం గ్రామం శివారులోని అటవీ ప్రాంతంలో అశ్వరావుపేట, టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 122,310 నగదు,2 కార్లు,16 ద్విచక్ర వాహనాలు,16 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మరికొందరు పారారైనట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి ఎస్సై టి. యాయాతి రాజు దర్యాప్తు చేస్తున్నారు.ఎస్సై మాట్లాడుతూ పేకాట, కోడిపందాలు వంటి జూదాలు నిర్వహిస్తే కఠినమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రజలు జూదం సంబంధించిన సమాచారాన్ని ఎఖుశ్రీ 112 కి కాల్ చేసి సమాచారం అందించగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్, టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్వపల్లిలో గ్రామసభ నిర్వహించి గిరిజనుల అభిప్రాయాల మేరకే భూసేకరణ చేపట్టాలి

**●గిరిజనులకు ఇష్టం లేకుండా బలవంతంగా భూసేకరణ చేయడం అన్యాయం: సీపీఎం**

**కుక్కునూరు, ది. 29 ఆగష్టు 2026. జనసముద్రం ప్రతినిధి మణికంఠ.**




కుక్కునూరు ఆగస్టు 29: అర్వపల్లి గ్రామంలో గ్రామసభ నిర్వహించి, అక్కడి గిరిజన రైతుల అభిప్రాయాలను బహిరంగంగా తెలుసుకున్న తర్వాతే భూసేకరణ ప్రక్రియ చేపట్టాలని సీపీఎం కుక్కునూరు మండల కమిటీ డిమాండ్ చేసింది. గిరిజనులకు ఇష్టం లేకుండా బలవంతంగా భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేయడం అన్యాయమని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు మొడియం నాగమణి అన్నారు. శనివారం కుక్కునూరు మండల కేంద్రంలోని సుందరయ్య భవనం ప్రజాసంఘాల కార్యాలయంలో సీపీఎం మండల కమిటీ సమావేశం మండల కమిటీ నాయకులు పట్ల లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అర్వపల్లి భూసేకరణ అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా మొడియం నాగమణి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ముంపు కారణంగా భూములు కోల్పోతున్న గిరిజన రైతులకు భూమికి బదులు భూమి కేటాయించిన నేపథ్యంలో, అర్వపల్లిలో గిరిజనులు సాగు చేసుకుంటున్న భూముల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సుమారు 40 ఏళ్లుగా గిరిజనుల అధీనంలో ఉండి, వారు వ్యవసాయం చేసుకుంటున్న భూములు ఒక్కసారిగా గిరిజనేతరుల పేర్లకు ఎలా మారాయో అధికారులు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. భూముల విషయంలో పదేపదే అవినీతి ఆరోపణలు వస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు జోక్యం చేసుకోవడం లేదని ఆమె ప్రశ్నించారు. గిరిజనుల సాగులో ఉన్న భూములకు సంబంధించి సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. గిరిజన రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా, వారికి ఇష్టం లేకుండా భూసేకరణ చేయడం వల్ల వారి జీవనాధారం దెబ్బతింటుందని అన్నారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు దీర్ఘకాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారి హక్కులను గుర్తించి, వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అర్వపల్లిలో తక్షణమే గ్రామసభ నిర్వహించి, గిరిజన రైతుల సమక్షంలో భూముల వివరాలు, హక్కులు, భూసేకరణ ప్రతిపాదనలపై బహిరంగంగా చర్చించి, గ్రామసభ అభిప్రాయాల మేరకే తదుపరి చర్యలు చేపట్టాలని కోరారు. గిరిజనుల భూములను వారి ప్రమేయం లేకుండా ఇతరుల పేర్లకు మార్చి, అనంతరం భూసేకరణ ద్వారా వారికి పరిహారం అందించే పరిస్థితి ఏర్పడితే అసలైన సాగుదారులైన గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. అధికారులు తక్షణమే స్పందించి గిరిజన రైతుల సమస్యను పరిష్కరించాలని, లేకుంటే గిరిజన రైతుల హక్కుల కోసం సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్, జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు, మండల కమిటీ సభ్యులు పట్ల సీతమ్మ, మేడిపల్లి బాబు, సీనియర్ నాయకులు షేక్ మహబూబ్ బాషా

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం

**జిల్లాఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 29**



అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ మాట్లాడుతూ తెలుగు భాష మన సంస్కృతి, సంప్రదాయాలు, సాహిత్య వైభవానికి ప్రతీక అని అన్నారు. విద్యార్థినులు తెలుగు భాష పట్ల అభిమానం పెంపొందించుకొని, నిత్య జీవితంలో తెలుగును విస్తృతంగా ఉపయోగించాలని సూచించారు.తెలుగు అధ్యాపకురాలు కొదమ దారమణి మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి పంతులు వ్యావహారిక భాషోద్యమాన్ని ముందుకు తీసుకువచ్చి, తెలుగు భాషను సామాన్య ప్రజలకు చేరువ చేశారని తెలిపారు. ప్రజలు మాట్లాడే సహజమైన భాషకు ప్రాధాన్యత కల్పిస్తూ తెలుగు భాష అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలుగు భాషను ప్రేమించడం, గౌరవించడం, పరిరక్షించడం, భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.అనంతరం ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థినులు విద్యతో పాటు క్రీడల్లో కూడా చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు.కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎల్. రమణమ్మ మాట్లాడుతూ జాతీయ క్రీడా దినోత్సవం ప్రాముఖ్యతను, భారత హాకీ రంగంలో మేజర్ ధ్యాన్ చంద్ అందించిన విశేష సేవలను వివరించారు. క్రీడలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో డాక్టర్ డి.సి.హెచ్. రాజుబాబు, డాక్టర్ జి. మేరీ పుష్ప, డాక్టర్ డి. శ్రీనివాసరావు, బి. శేఖర్, ఎస్. వెంకటరమణ తదితర అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ద్వారకాతిరుమలలో భక్తుల రద్దీ - గోవింద నామస్మరణతో మార్మోగిన చినవెంకన్న క్షేత్రం

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 29 ద్వారకాతిరుమల ప్రతినిధి**



క్యూలైన్లో వేచి ఉన్న భక్తులకు దద్దోజనం, చిన్నారులకు బిస్కెట్లు పంపిణీ చేస్తున్న ఆలయ సిబ్బంది.



ఆలయం ప్రాంగణంలో దర్శనం అనంతరం బయటకు వస్తున్న భక్తులు.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయం శనివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. స్వామివారికి అత్యంత ప్రీతికరమైన రోజు కావడంతో తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే క్షేత్ర పరిసరాలు గోవింద నామస్మరణతో మార్మోగాయి.భక్తుల భారీ రద్దీ కారణంగా తూర్పు రాజగోపురం, అనివేటి మండపం, వైకుంఠ క్యూ కాంప్లెక్సులు పూర్తిగా నిండిపోయాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. ప్రసాదం కౌంటర్లు, కల్యాణకట్ట, ఉచిత ప్రసాద వితరణ కేంద్రాల వద్ద కూడా రద్దీ విపరీతంగా పెరిగింది.యాత్రికుల సౌకర్యార్థం ఆలయ యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక క్యూలైన్ల ద్వారా దర్శనం కల్పించగా, స్థానికుల కోసం ప్రత్యేక లైన్లను ఏర్పాటు చేశారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు దద్దోజనం, చిన్నారులకు బిస్కెట్లు పంపిణీ చేయడంతో పాటు సిబ్బంది ఎప్పటికప్పుడు తాగునీరు అందించారు. నిత్య అన్నదాన పథకంలో వేలాది మంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.ఆలయ ఈవో వి. త్రినాథరావు అన్ని విభాగాలను స్వయంగా పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఇంజినీరింగ్ విభాగం అధికారులు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.

## హైదరాబాద్‌లో కుమారుడు.. మస్టర్‌లో ఉపాధి కూలీ!

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 29**





అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం ఆడాకుల పంచాయతీలో ఉపాధి హామీ నిధుల వినియోగంలో అక్రమాలు జరిగాయంటూ గ్రామస్థులు కలెక్టర్‌కు పీజీఆర్ఎస్‌లో చేసిన ఫిర్యాదుపై శనివారం ఏపీఓ అప్పలరాజు విచారణకు వచ్చారు. టీడీపీ గ్రామ అధ్యక్షుడు కూనిశెట్టి సత్తిబాబు మాట్లాడుతూ ఎంపీటీసీ అప్పన వెంకటరమణ కుటుంబంలో ముగ్గురికి మూడు జాబ్‌కార్డులు ఉన్నాయని ఆరోపించారు. హైదరాబాద్‌లో ఉంటున్న ఎంపీటీసీ కుమారుడు ఉపాధి పనులకు హాజరైనట్లు మస్టర్లలో నమోదు చేశారని తెలిపారు. ఈ విషయాన్ని గతంలో ఏపీఓ ఎదుట ఎంపీటీసీ అంగీకరించారని పేర్కొన్నారు. వీఆర్‌జీ రామ్‌జీ సిబ్బంది సహకారంతోనే అక్రమాలు జరుగుతున్నాయన్న అనుమానం ఉందన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఏపీఓ అప్పలరాజు మాట్లాడుతూ.. ఫిర్యాదులోని అంశాలపై విచారణ చేపడుతున్నామని తెలిపారు. ఈనెల 24న పూర్తిస్థాయి విచారణ నిర్వహిస్తామని చెప్పారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## కేడీ పేట పీహెచ్‌సీలో పిల్లల వ్యాక్సిన్ అందుబాటులోకి తేవాలి

**ఏపీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌కు బీజేపీ నాయకుల వినతి**

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 29**



అల్లూరి జిల్లా కొయ్యూరు మండలంలోని గిరిజన ప్రాంత ప్రజలకు పిల్లల వ్యాక్సిన్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌కు బీజేపీ నాయకులు వినతి చేశారు.

కొయ్యూరు మండలంలోని కొండగోకిరి, రత్నంపేట, కినపర్తి, రావణపల్లి, నల్లగొండ, అంతడా, బంగారంపేట, బట్టపనుకులు, నడింపాలెం, వెలగలపాలెం, శరభన్నపాలెం తదితర పంచాయతీల ప్రజలకు ప్రస్తుతం కొయ్యూరు కేంద్రంగా పిల్లల వ్యాక్సిన్లు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. దీంతో మారుమూల గిరిజన గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.గతంలో కేడీ పేట పీహెచ్‌సీలోనే వ్యాక్సిన్ అందుబాటులో ఉండేదని, జిల్లాల పునర్విభజన అనంతరం వ్యాక్సిన్ పంపిణీ కేంద్రాన్ని కొయ్యూరుకు మార్చడంతో దూరప్రాంతాల ప్రజలకు సమయానికి వ్యాక్సిన్ వేయించుకోవడం కష్టంగా మారిందన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లల తల్లిదండ్రులు రవాణా సౌకర్యాల కొరతతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గతంలో మాదిరిగానే కేడీ పేట పీహెచ్‌సీలో పిల్లల వ్యాక్సిన్లు అందుబాటులోకి తీసుకురావాలని ఏపీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌ను హృదయపూర్వకంగా కోరారు. దీనివల్ల కొండ ప్రాంతాల్లోని గిరిజన కుటుంబాలకు సకాలంలో వ్యాక్సినేషన్ సేవలు అందుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కొయ్యూరు మండల అధ్యక్షులు సంపరి శివకుమార్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరిమెల రాజు, దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ డీవీడీ ప్రసాద్, గుర్రం సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డప్పు కళాకారుడికి ఆర్థిక సాయం

**జనసముద్రంన్యూస్.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**




అశ్వరావుపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దొంతికుంట గ్రామానికి చెందిన డప్పు కళాకారుడు ఏం మల్లేష్ కి రూ. 5000 ఆర్థిక సాయం అందజేశారు. లివర్ మరియు కిడ్నీ సంబంధిత ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న మల్లేష్ వైద్య ఖర్చు నిమిత్తం ఆర్థిక సాయం కోరుతూ అశ్వరావుపేట లైన్స్ క్లబ్ ఆశ్రయించారు.ఆయన పరిస్థితిని తెలుసుకున్న క్లబ్ సభ్యులు స్పందించి వైద్య సహాయం నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్కినేని నరేంద్రబాబు, కార్యదర్శి బలమూరి సూర్యరావు. పలువురు లయన్స్ క్లబ్ సభ్యులు ఈ.కార్యక్రమానికి సహకారాలు అందించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ తన అవసరమైన సమయంలో లయన్స్ క్లబ్ అందించిన సహాయం ఎంతో ఉపయోగ కరమని కృతజ్ఞతలు తెలిపాడు.

## ఛలో ఢిల్లీని జయప్రదం చేయండి.

**●సీపీఐ కుక్కునూరు కార్యదర్శి కొన్నె. లక్ష్మయ్య**

**కుక్కునూరు, ది. 29 ఆగష్టు 2026. జనసముద్రం ప్రతినిధి మణికంఠ.**



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో జరిగే " బద్లావ్ జరూరీ హై - మార్పు కావాలి" మహర్యాలీని జయప్రదం చేయాలని సీపీఐ కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె. లక్ష్మయ్య పిలుపునిచ్చారు. స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయిన మాట్లాడారు. దేశ ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ధరల పెరుగుదలను అరికట్టాలని, సార్వత్రిక విద్య, వైద్య విధానాన్ని అందరికీ అందుబాటులోకి తేవాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతు పండించిన పంటలకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర , నిరుద్యోగులకు మెండుగా ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. కాగా పోలవరం ప్రాజెక్టు ముంపులో మిగిలి ఉన్న భూములను కుక్కునూరు మండలాన్ని యూనిట్ గా తీసుకొని పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు ఇచ్చిన తరహాలోనే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు కూడా పరిహారం చెల్లించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వరకా. శ్యామల,జిల్లా సమితి సభ్యులు అయితా. సురేష్ బాబు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీల్లో అన్ని వర్గాలకూ ప్రాధాన్యం: జక్కంపూడి రాజా





**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 29/ జనసముద్రం న్యూస్ :**

గ్రామ కమిటీలు, అనుబంధ విభాగాల నియామకాల్లో అన్ని సామాజిక వర్గాలకు సముచిత ప్రాధాన్యం ఇస్తూ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయనున్నట్లు మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తెలిపారు. శనివారం స్థానిక మండలంలోని ఇనుగంటివారిపేట, ముగ్గళ్ళ, వెదుళ్ళపల్లి, రాజంపేట గ్రామాల్లో నిర్వహించిన కమిటీల నియామక సమీక్ష సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, చలమళ్ళ సుజిరాజు, వైస్ ఎంపీపీ సత్యం మదనమోహన్ బాబు, మాజీ సర్పంచ్ సత్యం రాంపండు, కవల కృష్ణమూర్తి, పెదపాటి రమేష్ బాబు, పెందుర్తి దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే ప్రజా పాలన









**●ఐదు గ్రామాల్లో 'పల్లె పల్లెకు పొన్నం అన్న' కార్యక్రమం**

**ఎల్కతుర్తి, ఆగస్టు 29 (జనసముద్రం)**

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, అధికారుల సమక్షంలో వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా 'పల్లె పల్లెకు పొన్నం అన్న--పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఎల్కతుర్తి మండలంలోని సూరారం, దండేపల్లి, వీరనారాయణపురం, వల్లభాపూర్, ఇంద్రనగర్ గ్రామాల్లో సర్పంచుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు, యువత తమ సమస్యలను మంత్రికి, అధికారులకు విన్నవించారు. పంచాయతీ భవనాలు, అంతర్గత సీసీ రోడ్లు, ప్రధాన రహదారులు, తాగునీరు, డ్రైనేజీ, విద్య, వైద్యం, సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వినతులను స్వీకరించిన మంత్రి సంబంధిత అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా పాలనను ప్రజల వద్దకే తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు, యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మొగల్తూరులో దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం దొరికేనా..?

**•సీఎం పర్యటన నేపథ్యంలో ప్రజల్లో చిగురిస్తున్న ఆశలు**

మొగల్తూరు ఆగష్టు 29 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 1న మొగల్తూరులో పర్యటించనున్న నేపథ్యంలో స్థానిక ప్రజల్లో ఎన్నో ఆశలు చిగురిస్తున్నాయి. ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని దీర్ఘకాలిక సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి, వాటికి శాశ్వత పరిష్కారం లభిస్తుందని ప్రజలు ఆశిస్తున్నారు.

ముఖ్యంగా త్రాగునీటి సమస్య, రహదారుల దుస్థితి, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్యం, సాగునీటి సమస్యలు వంటి అంశాలపై ప్రజలు ప్రభుత్వ చర్యల కోసం ఎదురుచూస్తున్నారు. వర్షాకాలంలో రోడ్లపై నీరు నిలిచిపోవడం, పలు ప్రాంతాల్లో రహదారులు దెబ్బతినడం వంటి సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.

### 8 ఏళ్ల నిరీక్షణకు మోక్షం కలిగేనా..?

### మొగల్తూరు--వెంప రోడ్డు నిర్మాణం కోసం ఎదురుచూపులు

మొగల్తూరు--వెంప ప్రధాన ఆర్ అండ్ బి రహదారి నిర్మాణం కోసం ప్రజలు ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. సుమారు ఎనిమిదేళ్లుగా రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించకపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

రహదారి పలుచోట్ల అధ్వానంగా మారడంతో ప్రయాణం కష్టసాధ్యంగా మారింది. వర్షాలు కురిసిన సమయంలో పరిస్థితి మరింత దారుణంగా మారి రహదారిపై బురద, గుంతలు ఏర్పడుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. అత్యవసర సమయాల్లో ఆసుపత్రులు, విద్యా సంస్థలు, మార్కెట్లకు వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొగల్తూరు పర్యటన నేపథ్యంలో ఈ రహదారి సమస్యపై ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి. సీఎం దృష్టికి సమస్యను తీసుకెళ్లి మొగల్తూరు--వెంప రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని అని స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు.

### పవన్ కళ్యాణ్ దత్తత గ్రామం మొగల్తూరులో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం



జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దత్తత తీసుకున్న మొగల్తూరు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు ప్రాంతాల్లో మురుగు కాలువలు సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు రోడ్లపైకి చేరుతోంది.

దీంతో ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. మురుగునీరు నిలిచిపోవడంతో దోమలు, దుర్వాసనతో స్థానికులు అవస్థలు పడుతున్నారని చెబుతున్నారు. వర్షాలు కురిసిన సమయంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని ప్రజలు వాపోతున్నారు.

మొగల్తూరు అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేసి శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలోనైనా గ్రామంలోని డ్రైనేజీ సమస్యపై అధికారులు దృష్టి సారించి పరిష్కార చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

### శంకుస్థాపన చేసి వదిలేసిన మోడీ వంతెన

గత టీడీపీ ప్రభుత్వంలో మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేసిన మోడీ–మొగల్తూరు వంతెన నిర్మాణం ముందుకు సాగలేదు ప్రాంతంలో కీలకమైన వంతెన నిర్మాణం పూర్తయితే పేరుపాలెం బీచ్‌కు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ప్రస్తుతం పర్యాటకులు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులు తొలగడంతో పాటు, పేరుపాలెం బీచ్‌కు పర్యాటకుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉంది.

వంతెన నిర్మాణంతో మొగల్తూరు--పేరుపాలెం ప్రాంతాల మధ్య ప్రయాణ దూరం తగ్గి, పర్యాటక అభివృద్ధికి, స్థానిక వ్యాపారాలకు, ఉపాధి అవకాశాలకు ఊతం లభిస్తుందని



స్థానికులు ఆశిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వంతెన నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించి పనులను వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### ముందుకు సాగని శేరేపాలెం వంతెన నిర్మాణ పనులు

మొగల్తూరు మండలం శేరేపాలెం, భీమవరం మండలం తొందురు గ్రామాలను కలుపుతూ నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులు ఆదిలోనే ఆగిపోవడం స్థానిక రైతులను ఆందోళనకు గురిచేస్తుంది. పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగకపోవడంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వంతెన నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాల మధ్య రాకపోకలు మరింత సులభతరం కానున్నప్పటికీ పనులు నిలిచిపోవడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నరు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలోనైనా అధికారులు శేరేపాలెం వంతెన నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించి పనులను వేగవంతం చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

### పుంత రోడ్లను అభివృద్ధి చేయాలి

మొగల్తూరు మండలంలోని పుంత రోడ్లు అధ్వానంగా మారడంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో రోడ్లపై బురద పేరుకుపోవడంతో రాకపోకలు మరింత కష్టతరంగా మారుతున్నాయి. వ్యవసాయ పనుల కోసం పొలాలకు వెళ్లే రైతులు, పంటలను తరలించే సమయంలో ఇబ్బందులు పడుతున్నారు. పలు ప్రాంతాల్లో రహదారులు గుంతలమయంగా మారడంతో ప్రమాదాల ముప్పు కూడా పొంచి ఉంది. సంబంధిత అధికారులు పుంత రోడ్లను పరిశీలించి, అవసరమైన చోట్ల మట్టి, గ్రావెల్ వేసి రోడ్లను అభివృద్ధి చేయడంతో పాటు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజలు, రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పుంత రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# పాతనగరం మెట్రో రైల్ విస్తరణ పనులు మరింత వేగవంతం

**•ఓల్డ్ సిటీ మెట్రో కారిడార్ లో క్షేత్ర పరిశీలన చేసిన**

**•హెచ్ఎంఆర్ఎల్ అదనపు ఎండీ అజిత్ రెడ్డి**

హైదరాబాద్ పాతనగరం మెట్రో రైల్ విస్తరణకు సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖలు తమ పనులను వేగవంతం చేయాలని హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్, హైదరాబాద్ ఎయిర్పోర్ట్ మెట్రో లిమిటెడ్ అదనపు మేనేజింగ్ డైరెక్టర్ బి. అజిత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ రోజు (శనివారం) ఆయన ఓల్డ్ సిటీ లోని మెట్రో రైల్ కారిడార్ రోడ్ విస్తరణ పనుల తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. దారుష్షిఫా నుండి చాంద్రాయణ గుట్ట వరకు 7.5 కిలోమీటర్ల పరిధిలో జరుగుతున్న రోడ్ విస్తరణ పనులను మెట్రో రైల్ చీఫ్ ఇంజినీర్ శ్రీ ఎస్.భాస్కర్ రెడ్డి తో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ మార్గంలో ప్రభావిత ఆస్తులు మొత్తం 888 కి గాను, ఇప్పటికే స్వాధీనం చేసుకున్న 833 ఆస్తులను వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన 55 ఆస్తులలో ఉన్న వారసత్వ కట్టడాలు, పురాతన భవనాలు



వెంబడి మెట్రో రైల్ మార్గం విస్తరణకు చేపడుతున్న చర్యలను కూడా ఈ సందర్భంగా అధికారులతో చర్చించారు. ఈ కారిడార్ లో ఉన్న విద్యుత్ తీగలు, స్తంభాలు, వాటర్ వర్క్స్ కి సంబంధించిన పైప్ లు, తదితర యుటిలిటీలు అడ్డంకిగా మారకుండా వాటిని సురక్షితంగా తరలించే పనుల ఇంకా వేగవంతం చేయాలనీ అదనపు ఎండీ అజిత్ రెడ్డి తెలిపారు. భూసేకరణ పూర్తి అయిన ప్రభావిత ఆస్తుల తొలగింపు త్వరిత గతిన పూర్తి చేయాలనీ అదనపు ఎండీ అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పాతనగరం మెట్రో పనులను త్వరితగతిన పూర్తి చేసి స్థానిక ప్రజలకు రవాణా సౌకర్యాన్ని మరింత సౌలభ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇచ్చిన ఆదేశాలను అధికారులు చిత్తశుద్ధితో అమలు చేయాలని సూచించారు. ఓల్డ్ సిటీ మెట్రో పనుల పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారని అదనపు ఎండీ అన్నారు. ఈ కారిడార్ లోని జరిగే మెట్రో పనులతో సంబంధం ఉన్న అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేసి త్వరిత గతిన రైట్ అఫ్ వే (ఆర్ఓడబ్ల్యూ) వచ్చేలా కృషి చేయాలని అజిత్ రెడ్డి సూచించారు. అనేక సవాళ్ల మధ్య భూసేకరణకు విశేష కృషి చేసిన రెవెన్యూ అధికారులను ఆయన అభినందించారు. క్షేత్ర పర్యటనలో మెట్రో రైల్ స్పెషల్ ప్రాజెక్ట్ మేనేజర్ సి.వినోద్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కే.శ్యామ్ మోహన్ రెడ్డి, డిప్యూటీ సీఈ టి.రామచంద్రన్, ప్రాజెక్ట్ మేనేజర్ కే.నరసింగ రావు, భూసేకరణ డీజీఎం శ్రీ వి.ప్రవీణ్ కుమార్, జీహెచ్ఎంసి జోనల్ కమిషనర్ శ్రీ కే.సత్యనారాయణ, మెట్రో వాటర్ వర్క్స్ అధికారులు, హెచ్ఎంఆర్ఎల్ అధికారులు పాల్గొన్నారు.

# వనమహోత్సవం--2026లో భాగంగా హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్రీ ఉచిత మొక్కల పంపిణీ

**»'హైదరాబాద్ 5కే రన్' వేదిక వద్ద కార్యక్రమానికి విశేష స్పందన**

వనమహోత్సవం--2026లో భాగంగా హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్రీ ఆధ్వర్యంలో శనివారం హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరిగిన 'హైదరాబాద్ 5కే రన్' వేదిక వద్ద ఉచిత మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 5కే రన్‌కు వచ్చిన వారికి, సందర్శకులకు వివిధ రకాల మొక్కలను ఉచితంగా పంపిణీ చేయగా, ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ నేపథ్యంలో నగరంలో పచ్చదనాన్ని పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లు, నివాస




సముదాయాలు, అందుబాటులో ఉన్న ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కల పెంపకం ద్వారా వాయు నాణ్యత మెరుగుపడటంతో పాటు పట్టణ ఉష్ణోగ్రతల ప్రభావాన్ని తగ్గించడానికి, జీవవైవిధ్యాన్ని పెంపొందించడానికి, ఆరోగ్యకరమైన పట్టణ వాతావరణాన్ని నెలకొల్పడానికి దోహదపడుతుందని తెలిపారు.హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతంలో పచ్చదనాన్ని విస్తరించేందుకు హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్రీ ద్వారా అర్బన్ పార్కుల అభివృద్ధి, అవెన్యూ మరియు సెంట్రల్ మీడియన్ ప్లాంటేషన్లు, ల్యాండ్‌స్కేప్ అభివృద్ధి, నర్సరీల నిర్వహణతో పాటు ప్రజలకు ఉచిత మొక్కల పంపిణీ వంటి పలు హరిత కార్యక్రమాలను చేపడుతున్నట్లు అధికారులు వివరించారు.ఈ ఉచిత మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్రీ డైరెక్టర్ రోహిత్ గోపిడి, ×ఖీూ గారి, అసిస్టెంట్ డైరెక్టర్ (హార్టికల్చర్) దోనేపూడి చక్రపాణి గారి పర్యవేక్షణలో, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నిఖిల్ రెడ్డి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు సౌమ్య, నిఖిల్ కుమార్ మరియు అర్బన్ ఫారెస్ట్రీ సిబ్బంది నిర్వహించారు. మొక్కలను నాటి, వాటిని సంరక్షించడం ద్వారా హరిత హైదరాబాద్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు.

# పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాదారుడిపై పిడి యాక్ట్ నమోదు --

**»హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు భవానీనగర్ పోలీసుల చర్యలి**

ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసే సబ్సిడీ పిడిఎస్ (పిడిఎస్) బియ్యాన్ని అక్రమంగా సేకరించి, బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ ప్రభుత్వ నిధులకు నష్టం కలిగిస్తున్న నిందితుడిపై హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రివెంటివ్ డిటెన్షన్ (పిడి) యాక్ట్ ప్రయోగించడం జరిగింది.

నిందితుడి వివరాలు: పేరు: మహమ్మద్ రఫీక్ (వయస్సు: 24 సంవత్సరాలు),వృత్తి: సిసిటివి టెక్నీషియన్,

ప్రస్తుత చిరునామా: ఇంటి నం. 18-7-427/51, నషేమన్ నగర్, తాలాబ్‌కట్ట, హైదరాబాద్,

సొంత ఊరు: ఇంటి నం. 5-33, కొంతోర్ గ్రామం, మెదక్ మండలం ం జిల్లా, తెలంగాణ

నేర చరిత్ర మరియు వివరాలు:

నిందితుడు మహమ్మద్ రఫీక్ తక్కువ ధరకు పిడిఎస్ బియ్యాన్ని రకరకాల మార్గాల ద్వారా సేకరించి, పెద్ద మొత్తంలో నిల్వ చేసి, ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తూ లాభాలు గడిస్తున్నాడు. ఇతని చర్యల వల్ల పౌర సరఫరాల సంస్థకు, ప్రభుత్వానికి భారీగా ఆర్థిక నష్టం వాటిల్లడమే కాకుండా, ప్రజా పంపిణీ వ్యవస్థ పారదర్శకత తీవ్రంగా దెబ్బతింటోంది.ఇతడు 'ప్రివెన్షన్ ఆఫ్ బ్లాక్ మార్కెటింగ్ అండ్ మెయింటెనెన్స్ ఆఫ్ సప్లైస్ ఆఫ్ ఎసెన్షియల్ కమోడిటీస్ (ాదీవీమీజుజ) యాక్ట్ 1980' లోని సెక్షన్ 3(1) ం (2) మరియు 'తెలంగాణ పిడిఎస్

# రైతు బజార్‌ను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ కల్పం





నరసాపురం ఆగస్టు 29 జనసముద్రం ప్రతినిధి ధనంజయ్

శనివారం మధ్యాహ్నం 3 గంటలకు పశ్చిమగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పశ్రీ నరసాపురం రైతు బజార్‌ను సందర్శించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైస్ స్టాల్‌ను ఆమె పరిశీలించి, అక్కడ అందుబాటులో ఉన్న బియ్యం నిల్వలు, స్టాక్, విక్రయాలు, ధరలు పట్టిక, పలు వివరాలపై ఆరా తీశారు. రైస్ స్టాల్‌లో ఉన్న స్టాక్, విక్రయాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వినియోగదారులకు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా నాణ్యమైన బియ్యం, కూరగాయలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## రేవంత్ రెడ్డి ఒత్తిడి తో కేస్ నమోదు చేయలేదు

**బీ ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ .ఎస్ .ప్రవీణ్ కుమార్**

బాధితుడు విపరీతంగా గాయాలతో హాస్పిటల్ చేరారనీ

ఇతన్ని హాస్పిటల్ కి పంపించి మెడికల్ సర్టిఫికెట్ తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తారనీ తెలిపారు పోలీస్ స్టేషన్ కు పోయిన నాకు ఇలా జరిగింది అని గాంధీ హాస్పిటల్ కు వెళ్ళిన,ప్రైవేట్ హాస్పిటల్ కు వెళ్ళి మెడికల్ సర్టిఫికెట్ తీసుకొని రిజిస్టర్ పోస్ట్ లో పోలీసు లకు పంపిన కేసు నమోదు చేయలేదు

రేవంత్ రెడ్డి ఒత్తిడి తో కేస్ నమోదు చేయలేదన్నారు

జూబ్లీహిల్స్, బంజారా హిల్స్ లో గ్యాంగ్ ల స్వైరవిహారం అంత ఇంత లేదన్నారు

ఈ గ్యాంగ్ వార్ లో కింద స్థాయిలో పోలీసులు బలి అవుతున్నారు

ముత్తు యాదవ్ ను అకారణంగా సస్పెండ్ చేశారు.మొన్న నల్గొండ జిల్లాలో ఇదే పరిస్థితి. అని డిమాండ్ చేశారు పోలీసులు మనోవేదనకు గురి అవుతున్నారు అందుకే మొన్న ఎల్బీనగర్ లో పోలీస్ కానిస్టేబుల్ బలి అయ్యాడనీ ఆరోపించారు డీజీపీ మాత్రం ఆరు నెలల తన సర్వీస్ పై రివ్యూ పెట్టాడనీ జూబ్లీహిల్స్ లో జరిగితే మేడిపల్లి లో కేసు ఎలా అయిందన్నారు అసలు జూబ్లీహిల్స్ లో ఏమైంది.గ్యాంగ్ ల స్వైరవిహారం జరిగింది.

మేడిపల్లి లో జీరో ఎఫ్ ఐ ఆర్ అయిందన్నారు హరికృష్ణ అనే బాధితుడు పిర్యాదు చేశాడు మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ నన్ను అర్జెంట్ గా రమ్మన్నారు నేను జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక్క డెన్ లో ఉన్న అతన్ని కలవడానికి వెళ్ళాను అని మమ్ములను రాడ్ లతో నన్ను నా ఫ్రెండ్ కిరణ్ ను దాడి చేశారు ఎలాంటి ఎఫ్ ఐ ఆర్ లేకుండానే టాస్క్ ఫోర్స్ పోలీసులు కొండా సురేఖ ఓఎస్డీ నీ అరెస్ట్ చేసేందుకు వెళ్తారు కానీ కొండ సురేఖ కూతురు బెదిరిస్తే వెళ్ళిపోతారన్నారు అదే బిఆర్ ఎస్ వాళ్లను మాత్రం అన్నం తింటుంటే కూడా చూడకుండా లాక్కొని పోయారనీ పాలిటెక్నిక్ విద్యార్థులు జీవో 97ను రద్దు చేయాలని నిరసన చేస్తే విద్యార్థుల గొంతు నులిమి అరెస్ట్ చేశారు

అయితే ఇక్కడ మాత్రం అదేం లేదు.సుమంత్ గ్యాంగ్ లో తీవ్ర గాయపడిన వ్యక్తి చెయ్యి విరిగిందనీ మండిపడ్డారు మళ్ళీ ఇద్దరు కానిస్టేబుల్ వచ్చి అతన్ని పోలీసు స్టేషన్ కు తీసుకెళ్లారు అని బాధితుడు అంటున్నాడనీ అతనికి గాయాలు అయ్యాయి...తీవ్ర ఆందోళనలో ఉన్నాడు, సీసీ కెమెరాలలో అన్ని రికార్డ్ అయ్యాయి.బాధితుడు అంత ఇబ్బంది పడుతున్నాడు కనీసం హాస్పిటల్ కు పంపకుండా అక్కడే ఉంచుకున్నారు పోలీసులు అని తెలిపారు ఇంత జరిగిన ఎందుకు ఎఫ్ ఐ ఆర్ చేయలేదు . రేవంత్ రెడ్డి చేయకుండా అడ్డుకున్నాడా. అని కిరణ్ కు ముఖ్యమంత్రి కి ఏమైనా సంబంధం ఉన్నదా.. హరికృష్ణ పై మళ్ళీ మాదాపూర్ పోలీసు స్టేషన్ లో సుమంత్ గ్యాంగ్ పిర్యాదు చేశారన్నారు

డబ్బులు వసూలు చేసి నాకు మంత్రులు తెలుసు అధికారులు తెలుసు నీకు పని చేపిస్తాను అని చెప్పాడు.ఇవన్నీ జరిగిన తరువాత హరికృష్ణ ఫోన్ ఎత్తడం లేదు అందుకే పిర్యాదు చేశాం అన్నారు మాదాపూర్ లో కూడా ఎఫ్ ఐ ఆర్ కాలేదు అంటే ముఖ్యంత్రి ఒకే అంటేనే కేసు నమోదు లేకుంటే లేదనీ స్పష్టం చేశారు అయితే మధ్యలో కొండా సుష్మిత ముఖ్యమంత్రి పై మాట్లాడింది అప్పుడు మేడిపల్లి లో కేసు నమోదు చేయాలని ఆదేశాలు రాగానే ఆగమేఘాల మీద కేసు నమోదు అయిందన్నారు ముత్తు యాదవ్ చేసిన పాపం ఏంటి...ఆయన రాజేంద్ర నగర్ లో మంచి ఆఫీసర్.

అమెరికా నుండి వచ్చిన ముఖ్యమంత్రి డీసీపీ , ఎసిపి లను పిలిచి అరెస్ట్ ఎందుకు చేయలేదు అనగానే ముత్తు యాదవ్ పై చర్యలు తీసున్నారన్నారు

ఎసిపి వెంకట్ రెడ్డి పై ఎందుకు చర్యలు తీసుకోలేదు

డీసీపీ పై కూడా ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు

హరిక్రిష్ణ అనే అతన్ని కొట్టుకుంటూ వీడియో కాల్ చేసి ఎవరికో చూపించారు అంట ఎంత ఘోరం హత్యాయత్నం చేస్తూ వీడియో కాల్ చూపించారు అంటే రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఎలా ఉందో అర్థం చేసుకోవాలనీ ముఖ్యమంత్రి ఇంటికి జూబ్లీహిల్స్ లో ఇంత పెద్ద దారుణం జరిగితే ఎందుకు కేసు కాలేదు

దీనిపై సిట్ వేసి విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం అని పేర్కొన్నారు

ముఖ్యమంత్రికి మంచిగా ఉంటే జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ లో డ్యూటీ లేదంటే చార్మినార్,కలపతర్,బొల్లారం, బహదూర్ పూర్,లో డ్యూటీ వేస్తున్నారనీ

ముత్తు యాదవ్ ఏం పాపం చేశాడు ఆయను ఎందుకు బలి చేశారు

డీజీపీ కింద స్తాయి పోలీసులను కాపాడుకోకపోతే ఎవరు కాపాడుతలేరన్నారు

తెలంగాణ భవన్ లో ఉన్న మాకు మా సమస్యలపై మాట్లాడండి అని చెప్తున్నారని మహిళ కానిస్టేబుల్ లకు టాయిలెట్ లు కట్టలేరా.

ముఖ్యమంత్రి సభలకు వందల కోట్లు ఖర్చు పెడుతున్నారు మరి మహిళ కానిస్టేబుల్, ఎస్సై లకు మాత్రం బాత్రూం లు కట్టడం లేదనీ అన్నారు

ఫోర్ బ్రదర్ అనే ఫ్యూచర్ సిటీ కి మాత్రం పోలీస్ లను పంపుతున్నారనీ

2012 బ్యాచ్ ఎస్సై లకు ప్రమోషన్ లు ఇవ్వండి అని అధికారుల చుట్టూ, రాజకీయ నాయకుల చుట్టూ తిరుగుతున్నారు.

మేము జూనియర్ ల కింద పని చేయాల్సి వస్తుంది అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వారి బాధలు పట్టించుకోండి డీజీపీ

మేము గట్టిగా అడిగితే మా బిఆర్ఎస్ నాయకుల గన్ మెన్ లను తీసివేస్తున్నారనీ ఆరోపించారు మరి జానా రెడ్డి కి ఎందుకు ఇచ్చారు ఆయన ఏం హోదా లో ఉన్నారు.ఎందుకు ఇస్తున్నారు ఆయన బుల్లెట్ ప్రూఫ్ కారు కూడా ఇచ్చారనీ

అదే మా జోగు రామన్న కు ఎందుకు ఇవ్వడం లేదు.జూబ్లీహిల్స్ లో అటెంప్ట్ మర్డర్ కేసు ఉన్నది మరి సుమంత్ ఎక్కడ ఉన్నాడన్నారు దాన్ని రాజకీయాల కోసం వాడుకుంటున్నాడనీ

కిరణ్ అనే వాడు రేవంత్ రెడ్డి దోస్తు ఎప్పుడూ రేవంత్ తో పాటు పట్టుబడ్డాడు.

కిరణ్ అనే ఆయన ట్రూ కాలర్ ఐడి లో పీఏ టు రేవంత్ రెడ్డి అని రాసుకున్నాడు

పెద్ద పెద్ద అధికారుల అవినీతి మాత్రం ఏసీబీ కనిపించదనీ మండిపడ్డారు

వీళ్ళ దగ్గరకు ఏసీబీ మాత్రం పోదనీ కింది స్థాయి అధికారులకు మాత్రం ఏసీబీ పోతుంది. రాజకీయ చదరంగంలో పోలీస్ అధికారులను బలిచేస్తున్నారు.దిన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. అని తెలిపారు వీటి అన్నింటిపై చర్చ జరగాలి అంటే సిట్ వేయాలి.

# చెట్లే ప్రకృతికి రక్ష - వాటికి రక్షణగా రాఖీలు.
## - అపిలేపల్లి పాఠశాల విద్యార్థులు వినూత్న కార్యక్రమం.




**కుందుర్పి ఆగస్టు 29, జనసముద్రం న్యూస్ :**
సమాజంలో చెట్లే ప్రకృతికి రక్షా అని వాటిక రక్షణగా రాఖీలని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, అన్నారు. శుక్రవారం అన్నాచెల్లెళ్ల ఆత్మీయతకు, రక్షణకు ప్రతీకగా ప్రతి ఏటా రాఖీ పండుగ జరుపుకొంటారు. ఈ క్రమంలోనే పవిత్రమైన రక్షాబంధన్ వేడుకలను అపిలేపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఒక వినూత్న ఆలోచనతో పాఠశాలలో జరుపుకున్నారు.తొలత చెట్లుకు విద్యార్థులు రాఖీలు ను కట్టి ప్రేమాభిమానాలు చాటుకున్నారు.
ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.చెట్లు మనకు నిత్యం ప్రాణవాయువును అందిస్తూ, పర్యావరణాన్ని కాపాడుతున్న చెట్లకు రాఖీలు కట్టి వాటిని రక్షించాలనే సందేశాన్ని సమాజానికి, తల్లిదండ్రులకు అందించారు.
పాఠశాల ఆవరణలోని ఉసిరి, టేకు, మామిడి, కొబ్బరి, మహాగని , మేడి, వెలగ, చింత, వక్క సరుగుడు బాదం చెట్ల చుట్టూ విద్యార్థులు చేరి వాటిని వారి కుటుంబ సభ్యులగా భావించి వాటికి కుంకుమ, బొట్లు పెట్టి నీళ్లు పోసి పూజలు చేసి,రాఖీలు కట్టారు. "మొక్కలను కాపాడుకోవడం అంటే మన భవిష్యత్తును మనమే కాపాడు కోవడమే" అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణపై తోటి విద్యార్థులకు అవగాహన కల్పించి విద్యా కుసుమాలను జన జాగృతి చేశారు.తధ్వార విద్యార్థులు మొక్కలకు నీరు పోయడం, వాటిని సంరక్షించడం, పండుగలు , జాతర్ల పేరుతో చెట్లను నరికివేయకుండా చూడడం, పుట్టినరోజు నాడు , మాతృదినోత్సవం నాడు అమ్మకు గుర్తుగా మరిన్ని మొక్కలు నాటడం వంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చి వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ నేపథ్యంలో
ఈ వినూత్న రాఖీ వేడుకలో సీనియర్ ఉపాధ్యాయులు బొమ్మయ్య మాట్లాడుతూ. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో ప్రకృతి పట్ల, మొక్కల పట్ల ప్రేమ, అనుబంధం ఏర్పడుతుంది అన్నారు.
అదే విధంగా మనుషుల మధ్యే కాకుండా మనిషికి , ప్రకృతికి మధ్య కూడా అవినాభావ సంబంధం ఉండాలని చాటి చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలచే చిన్నారుల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతను పెంపొందించడం అవుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, హనుమంత రాయుడు , ఉపాధ్యాయ బృందం నాగేశ్వరి , సురేష్ , లోకేష్ , రాజా , విద్యార్థులు పాల్గొన్నారు.

# చల్లా లలిత కుమారి సేవలు ఆదర్శనీయం



**కుందుర్పి ఆగస్టు 29, జన సముద్రం న్యూస్ :**
ప్రధానోపాధ్యాయురాలుగా చల్లా లలిత కుమారి పనిచేస్తూ తనువును చాలించారని, ఆమె 24వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక సి అండ్ ఐ జి యమ్ చర్చ్‌లో విశ్వాసులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంచి పెట్టారు. ఆమె కూతురు టీచర్ చల్లా విద్యుల్లత, ప్రవల్లిక, ప్రవీణ్, పల్లెపాటి, దీప్యా, ప్రో ఇన్ లైన్ జిమ్ నిర్వాహకుడు నవీన్ నిశ్చల్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చర్చ్‌లో జరిగిన ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు.
ఆమె భర్త,వినియోగదారుల సంఘ జిల్లా అధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చింతన్న, జర్నలిస్ట్ లింగప్రసాద్, రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి ప్రసంగిస్తూ పాఠశాల విద్యాబోధనగా వేలాది మంది పిల్లలకు విద్యాబోధనతో పాటు, అనాధ, పేద పిల్లల చదువులకు సహాయం చేసి ఉత్తమ ఉపాధ్యాయినిగా అవార్డు తీసుకోవడం క్రమశిక్షణ మారుపేరైన ప్రధానోపాధ్యాయులు పాల్ రాజు, మేరీ రాణితో కలిసి పనిచేసిన లలిత కుమారి సేవలు విద్యా రంగానికి ఎనలేనివి అని కొనియాడారు. ఆమె భర్త, కుమారులు, కుమార్తెలు సామాజిక సేవలో ఉండడం విశేషం అని కొనియాడారు.
ఆమె సేవలు చిరస్మరణీయం అన్నారు.కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీ రమేష్, మాజీ అధ్యక్షులు పాపం పల్లి రామాంజినేయులు, సింగిల్ విండో అధ్యక్షులు మల్లిపల్లి నారాయణ, వ× జడ్పీటీసీ కొల్లాపూరి,
ఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టర్స్ ఐసయ్య, డి, నారాయణ పాల్, బిషప్ జాన్సన్ బాబు, గోల్డెన్ బెల్స్ డేవిడ్,ఆమె పెద్ద కుమారుడు ఫిజికల్ డైరెక్టర్ కిరణ్ చౌదరి, ఓబుళరాజు, చర్చ్ సంఘ పెద్దలు రోజ్లీ రాజేష్, అర్థర్ బాబు, బంగ్లా ప్రసాద్, జోసఫ్ కిశోర్ సునీల్, టీచర్ భాస్కర్, శోభా రాణి, శాంతిఐసయ్య, అడ్వకేట్ పరిపూర్ణ,సెలీనా చౌదరి, వినయ,డాక్టర్ మెర్సీ హర్షిణి డాక్టర్ నివేదిత చౌదరి, నిహారిక చౌదరి, ప్రెసిల్లా, శాంతి, సావిత్రి నయోమి,తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు, ఘనంగా శ్రద్ధాంజలి అర్పించారు.




# కొమెర దుర్గారావు కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన మహిళా నాయకులు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగస్టు 29;**
రక్షాబంధన్ సందర్భంగా మాచర్ల పట్టణంలోని టీడీపీ టౌన్ అధ్యక్షులు కొమెర దుర్గారావు వారి కార్యాలయంలో టిడిపి ఆడబిడ్డలు పచ్చిపాల అనురాధ మరియు టి.దుర్గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు కి రక్షాబంధన్ పండుగ శుభకాంక్షలు తెలిపి, రాఖీ కట్టడం జరిగింది.

# పెద్ద కాలువలో కల్లుగీత కార్మికుడు గల్లంతు

**జనసముద్రంన్యూస్, మాచర్ల రూరల్, ఏకోనాంపేట, ఆగష్టు 29;**
రెండు రోజుల క్రితం ఏకోనాంపేట గ్రామంలో పిఎఫ్ టి చేసుకుంటూ, దానిలో భాగంగా 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న పశువేముల గ్రామంలో గల ఈత చెట్లు కి కల్లు వచ్చే సమయంలో పశువేముల కి చెందిన గీత కార్మికుడు పొచ్చిమల్ల ప్రభుదాస్ గౌడ్ (ఏసోబు) ఈత చెట్టు ఎక్కి కల్లు తీస్తున్న క్రమంలో కాలికి ఉన్న బంధం తెగిపోవడంతో క్రింద ఉన్న పెద్ద కాలువలో పడి గల్లంతయ్యాడు. శనివారం కి రెండు రోజులు అవుతుంది. బాడీ మాత్రం పైకి తేల లేదు. కరెంట్ పట్టి ఉండవచ్చునని భావిస్తున్నారు. కావున దయచేసి ప్రభుదాస్ గౌడ్ ఆచూకీ కనిపెట్టాలని రెండు జిల్లాల కల్లు గీత కార్మికుల సంఘం అధ్యక్షుడు పోలగాని బ్రహ్మం గౌడ్ ఎక్సైంజ్ సూపరింటెండెంట్ ను కోరుతున్నానని అన్నారు.


గల్లంతైన ప్రభుదాస్ గౌడ్ (ఫైల్ ఫోటో)

# ఆకస్మిక మృతి చెందిన నారాయణ కుటుంబానికి టిడిపి నేత నల్లగొండ వెంకటసుబ్బారెడ్డి రూ-10వేల ఆర్థిక సాయం



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 29:**
ఒంటిమిట్ట మండలం రాచగుడి పల్లె లోని హరిజనవాడ కు చెందిన కాకి నారాయణ శనివారం ఆకస్మిక మృతి చెందడంతో ఆ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ ప్రతినిధి నల్లగొండ వెంకటసుబ్బారెడ్డి వారి కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి వాళ్ళ కుటుంబాన్ని ఆదుకున్నారు.
వాళ్ల కుటుంబ సభ్యులకు ఏదైనా అవసరం ఉంటే తన వద్దకు వచ్చి తెలియజేయాలని మీకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని నల్లగొండ సుబ్బారెడ్డి అన్నారు.
ఎవరైనా పేద ప్రజలకు ఆర్థిక సహాయం అందించడంలో సేవా కార్యక్రమాలు ముందుండి నేనున్నానని ఆ గ్రామ ప్రజలకు సహాయం అందిస్తున్న నల్గొండ సుబ్బారెడ్డి గారికి హరిజనవాడ ప్రజలు తెలిపారు.

# అపిలేపల్లిలో ఘనంగా తెలుగు భాష, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు.

**కుందుర్పి: ఆగస్టు 29 జన సముద్రం న్యూస్:**
మండల పరిధిలోని అపిలేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సి. తిమ్మప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా హాజరై వేడుకలను విజయవంతం చేశారు. ఒకవైపు తెలుగు భాష గొప్పతనం, మరోవైపు క్రీడల ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలుగు భాషకు గొప్ప చరిత్ర, సాహిత్య సంపద, సంస్కృతి, సంప్రదాయాలు ఉన్నాయని తెలిపారు. తెలుగు భాషను ప్రేమించి, భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మాతృభాషలో విద్యాభ్యాసం, సాహిత్యంపై అవగాహన విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. తెలుగు భాషలోని గొప్ప కవులు, రచయితలు, సాహితీవేత్తల రచనలను విద్యార్థులు చదివి భాషపై మరింత పట్టు సాధించాలని సూచించారు.
తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన



కల్పించారు. ఈ సందర్భంగా 'మధురశ్రీ' కలం పేరుతో రచనలు చేసిన ఉపాధ్యాయులు పరుశప్ప ప్రత్యేకంగా పాల్గొన్నారు. అలాగే బొమ్మయ్య, రేవన్న, ధరణి, ఉష, సునీత, శివప్రసాద్, రేణుక, జయశ్రీ, అనసూయమ్మ, పరమేశ్వర్ తదితర ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.
అనంతరం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు క్రీడల ప్రాధాన్యతను వివరించారు.
చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని ఉపాధ్యాయులు సూచించారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, సమయపాలన, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతిరోజూ కొంత సమయం క్రీడలకు కేటాయించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని చెప్పారు.
విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సాహిత్యంపై ఆసక్తి పెంచుకోవాలని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. భాష మన సంస్కృతికి ప్రతిబింబమైతే.. క్రీడలు మన ఆరోగ్యానికి ప్రతీక అని పేర్కొన్నారు.
తెలుగు భాషను గౌరవిస్తూ, మన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షిస్తూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థుల్లో ఉత్సాహం కనిపించింది. తెలుగు భాషపై అవగాహన కార్యక్రమాలతో పాటు క్రీడల ప్రాధాన్యతను వివరించడంతో విద్యార్థులు ఆసక్తిగా కార్యక్రమాన్ని వీక్షించారు. "తెలుగు మన గర్వం.. క్రీడలు మన ఆరోగ్యం" అనే సందేశంతో కార్యక్రమం కొనసాగింది.
కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ఉపాధ్యాయులు, విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

# చదువుకు చక్రాలు.. విద్యార్థులకు అండగా ఎమ్మెల్యే అమిలినేని

**-విద్యార్థుల కష్టాలు చూసి సైకిళ్ల పంపిణీ.**
**-తెనగల్లులో 'అమిలినేని విద్యాచక్రం'.. రూ.5 కోట్లతో 7,300 సైకిళ్లు: ఎమ్మెల్యే**

**కుందుర్పి ఆగస్టు 29, జన సముద్రం న్యూస్ :**
విద్యార్థులు పుస్తకాల బ్యాగులు మోసుకుంటూ కిలోమీటర్ల కొద్దీ నడిచి పాఠశాలలకు వెళ్తున్న దృశ్యాలు చూసి తన మనసు చలించిపోయిందని, వారి కష్టాలను తీర్చాలనే ఉద్దేశంతో ఎస్సార్సీ ట్రస్ట్ సహకారంతో 'అమిలినేని విద్యాచక్రం'
కార్యక్రమాన్ని చేపట్టినట్లు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తెలిపారు.
కుందుర్పి మండలం తెనగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ ముఖ్యఅతిథులుగా పాల్గొని విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సార్సీ సంస్థ సహకారంతో రూ.5 కోట్ల వ్యయంతో 7,300 సైకిళ్లను విద్యార్థులకు అందిస్తున్నట్లు తెలిపారు. సంస్థ చైర్మన్ రాజగోపాల్‌తో పాటు వెంకటేష్, యశ్వంత్, ధర్మతేజ, అవినాష్ తదితరులు, సంస్థలో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగుల కృషి ఇందులో ఉందన్నారు.
తెనగల్లు నుంచి 9 మంది ఉపాధ్యాయులు
తెనగల్లు గ్రామం నుంచి మెగా డీఎస్సీ ద్వారా తొమ్మిది మంది ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు




సాధించడం అభినందనీయమన్నారు.
రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల మందికి పైగా పరీక్ష రాయగా 16,500 మందికి ఉద్యోగాలు లభించాయని, అందులో తెనగల్లు నుంచి తొమ్మిది మంది ఉద్యోగాలు పొందడం గ్రామానికి గర్వకారణమన్నారు.
కష్టపడి ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులపై అసత్య ఆరోపణలు చేసి వారిని, వారి కుటుంబాలను అవమానించడం సరికాదని అన్నారు. డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపణలు చేస్తున్న వారిపై విమర్శలు చేశారు. అక్రమాలకు పాల్పడిన వారు ఎవరైనా ప్రభుత్వం ఉపేక్షించదని స్పష్టం చేశారు.
పేద విద్యార్థికి అండగా
తెనగల్లు గ్రామానికి చెందిన పేద విద్యార్థి భారతి న్యాయ విద్య చదివే బాధ్యతను తాము తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామంలో త్వరలో లైబ్రరీ ఏర్పాటు చేస్తామని




తెలిపారు.
గత ప్రభుత్వ హయాంలో బీటీపీ ప్రాజెక్టును పట్టించుకోలేదని విమర్శించిన ఎమ్మెల్యే.. ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధికికృషి చేస్తున్నారని తెలిపారు. యువతకుఉద్యోగ,ఉపాధిఅవకాశాలుకల్పించేందు కు పరిశ్రమలను తీసుకువస్తున్నారని పేర్కొన్నారు.
గత ప్రభుత్వ పాలనపై విమర్శలు చేస్తూ పట్టా భూముల పాస్‌పుస్తకాలపై అప్పటి సీఎం జగన్ తన బొమ్మను వేసుకున్నారని ఆరోపించారు. తాము కష్టపడి సంపాదించామని, లంచాలు తీసుకోలేదని, భూ కబ్జాలకు పాల్పడలేదని అన్నారు.
మరో పదిహేనేళ్లుకూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని, అందరం కలిసికట్టుగా పనిచేసి కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# భద్రాచలంలో గోదావరి పుష్కర ఘాట్ల నిర్మాణాలు
## గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రారంభమైన పుష్కర పనులు





**జన సముద్రం న్యూస్ ఆగస్టు 29**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**
భూమిపూజా కార్యక్రమంలో పాల్గొన్న భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ పర్యవేక్షణలో రు. 46.65 కోట్లు నిధులతో ముడుదశల్లో ఘాట్ నిర్మాణాలు
భద్రాచలంలో వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలు - 2027 కోసం ఏర్పాట్లలో భాగంగా ఘాట్ల నిర్మాణాలు శనివారం ప్రారంభమైనాయి.
గోదావరి నది ఆయకట్టు పరివాహక ప్రాంతంలో ప్రారంభించిన ఈ పుష్కర పనుల కోసం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్,భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ క్రమంలో పురోహిత పండితులు జిల్లా కలెక్టర్,భద్రాచలం ఎమ్మెల్యేతో పూజలు నిర్వహించారు.అనంతరం జే.సీ.బీ సహాయంతో మట్టిని తీసి భూమి పూజ తో పుష్కర పనులను అంగరంగ వైభవంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ.. గోదావరి పుష్కరాలు 2027 కు మూడు విడతలుగా పనులను శ్రీకారం చుట్టామని తెలిపారు. అందులో భాగంగా తొలి విడుత పనులు రు. 46.65 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయించిందని పేర్కొన్నారు.రెండో విడత పనులు రు. 1.75 కోట్లు,మూడో విడత పనులు రు. 60 లక్షలు మొత్తం రు.49కోట్లతో ఈ పుష్కర ఘాట్ పనులు కొనసాగుతాయని తెలిపారు. వచ్చే ఈడాది మార్చ్ నెల లోపు ఈ పనులన్నీ పూర్తి కానున్నాయని వెల్లడించారు.
మొదట భద్రాచలంలో పుష్కర ఘాట్ పనులు, అనంతరం దుమ్ముగూడెం మండలంలో పర్ణశాల, బూర్గంపాడు మండలంలో మోతే పట్టి నగర్ ప్రాంతాలలో ఘాట్ పనులు కొనసాగుతాయన్నారు. చివరగా ములుగు జిల్లాలోని చిన్నరావిగూడెం, రామానుజావరం, రామచంద్రాపురం ప్రాంతాలలో పుష్కర ఘాట్ పనులు జరగనున్నాయని తెలిపారు.
అనంతరం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దుల్లో వచ్చే ఏడాది 2027 జూన్, జూలై నెలలో నిర్వహించే గోదావరి పుష్కరాల భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పనులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. సరిహద్దు ప్రాంతాలైన వాజేడు, వెంకటాపురం ప్రాంతాలలో ఈ పుష్కర ఘాట్ పనులు కొనసాగుతాయని పేర్కొన్నారు.
ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం అభివృద్ధి మరమ్మత్తు పనులు రు. 351 కోట్లతో కొనసాగుతున్నాయని అన్నారు. ప్రతిరోజు జరుగుతున్న దేవాలయ మరమ్మత్తు పనులపై జిల్లా కలెక్టర్ అంకిత్, అధికారులు సమీక్షిస్తూ పనులు వేగవంతంగా చేపడుతున్నట్లు తెలిపారు.
అదేవిధంగా గోదావరి పుష్కర పనులు సకాలంలో పూర్తిచేసేలా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పని చేయాలన్నారు.
ముఖ్యంగా ఆర్ అండ్ బి అధికారులు భద్రాచలం కరకట్ట ప్రాంతంలో సర్వీస్ రోడ్డు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసేలా ప్రణాళిక చేపట్టి చర్యలు చేపట్టాలన్నారు.
అదేవిధంగా పుష్కరాలకు వచ్చే భక్తులకు సౌకర్యార్థం స్నానాల ఘాట్, మరుగుదొడ్లు తదితర వసతులన్నీ పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. భద్రాచలం ప్రాంతాన్ని కంటికి రెప్పలా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో భద్రాచలం టెంపుల్ ఈ.వో దామోదర్ రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఇరిగేషన్ సీ.ఈ శ్రీనివాస్ రెడ్డి,ఎస్.ఈ మహేశ్వర రావు, డీ.ఈ సబ్ డివిజన్ -1 భాగ్యరాజ్ రాథోడ్,ఈ.ఈ జానీ, భద్రాచలం సర్పంచ్ పునేం కృష్ణ, పంచాయతీ ఈ.వో శ్రీనివాస్,తహసీల్దార్ రవి,వార్డు సభ్యులు సుబ్బా రావు, బండారు శరత్, స్థానిక నేతలు భోగాల శ్రీనివాస్ రెడ్డి, బుడగం శ్రీనివాస్,ఏ.ఈ.ఈ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం ,ఆగస్టు 30,2026

# ఘనంగా తెలుగు భాషా మరియు జాతీయ క్రీడా దినోత్సవాలు

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 29/ జనసముద్రం న్యూస్ :**
స్థానిక బొబ్బిలంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కోలా సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మేజర్ ధ్యాన్ చంద్, గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



ఈ సందర్భంగా పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు ఎం. పాపారత్నం, వ్యాయామ ఉపాధ్యాయురాలు వి. సుబ్బలక్ష్మిలను ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు తెలుగు భాషా ప్రాధాన్యతను, తీపిదనాన్ని తెలుసుకుని భాషా వికాసానికి కృషి చేయాలని కోరారు. అలాగే సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ, శారీరక మానసిక వికాసానికి దోహదపడే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

# రాత్రిపూట వాహనాల తనిఖీలు



**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 29/ జనసముద్రం న్యూస్:**
స్థానిక మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం రాత్రి ఎస్ఐ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా గస్తీ నిర్వహించారు.
ఈ సందర్భంగా రహదారులపై రాకపోకలు సాగిస్తున్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.
అలాగే అనుమానాస్పదంగా కనిపిస్తున్న వ్యక్తులను విచారించి, పలు వాహనాల వివరాలను పరిశీలించారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకే ఈ తనిఖీలు చేపట్టామని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సమాచారం కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీను నాయక్ తెలిపారు.

# ఎస్ఐఆర్ ఫేజ్2పై బీఎల్ఏలకు శిక్షణ

**జన సముద్రం న్యూస్ । నాంపల్లి । నల్లగొండ ఆగస్టు 29**
మునుగోడు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ఫేజ్2 ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలకు శిక్షణ కార్యక్రమం శనివారం మునుగోడులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు బీఎల్ఏ సూపర్వైజర్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ ఫేజ్2లో భాగంగా తమ పరిధిలోని ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించడం అర్హులైన ఓటర్లను జాబితాలో నమోదు చేయించడం అవసరమైన సవరణలు చేపట్టడం ఓటర్ల వివరాలను పరిశీలించడం వంటి అంశాలపై శిక్షణ అందించారు. ఈ సందర్భంగా గాంధీ భవన్ నుంచి మాస్టర్ ట్రైనర్ SIR కోఆర్డినేటర్ శ్రీ మాణిక్యం మల్లేష్ యాదవ్ హాజరై బీఎల్ఏలకు ఫేజ్2లో చేపట్టాల్సిన కార్యాచరణ బూత్ స్థాయిలో నిర్వహించాల్సిన బాధ్యతలు ఓటరు జాబితా పరిశీలన విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. నాంపల్లి మండలంలోని ప్రతి బూత్ పరిధిలో అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉండేలా చూడడంతో పాటు తప్పులు ఉన్న వివరాలను గుర్తించి సవరణలకు చర్యలు తీసుకోవాలని నాయకులు బీఎల్ఏలకు సూచించారు ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి బీఎల్ఏలు బీఎల్ఏ సూపర్వైజర్లు వివిధ గ్రామాల సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గ్రంథాలయ భవనానికి భూమి పూజ చేసిన సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్



**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**
అమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించనున్న గ్రంథాలయ భవనానికి శనివారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.
ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. సహకారంతో సి.ఎస్.ఆర్. నిధుల నుంచి రూ.2 లక్షలు మంజూరు కావడంతో గ్రంథాలయ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.
స్థానిక సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్, ఉప సర్పంచ్ విజయ్ రాథోడ్ వార్డు సభ్యులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. గ్రామంలో విద్యార్థులు, యువత మరియు పుస్తక ప్రియులకు గ్రంథాలయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు.
ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లేష్, దేవేందర్, సీతారాం, జయందర్, కవిత మణిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే చర్యలు తప్పవు: ఎస్సై మణికృష్ణ

**(రాజుపాలెం )( జన (సముద్రం నాయక్ )**
రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు, ప్రయాణికులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని రాజుపాలెం సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) మణికృష్ణ సూచించారు. రాజుపాలెం ఎస్ ఆఫ్ ఎస్ స్కూల్ వద్ద శనివారం ఆయన వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా పరిమితికి మించి, అత్యధిక లోడుతో ప్రయాణికులను తరలిస్తున్న ఒక ప్యాసింజర్ ఆటోను ఎస్సై నిలిపివేశారు. ఆటోలో ప్రమాదకర రీతిలో ప్రయాణిస్తున్న ప్రయాణికులందరినీ కిందకు దించి, రోడ్డు ప్రమాదాలపై వారికి ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఆటోల్లో సామర్థ్యానికి మించి ప్రయాణించడం వల్ల జరిగే ప్రమాదాలు, ప్రాణ నష్టాల గురించి వివరించారు. ప్రయాణికులు కూడా తమ ప్రాణాలను పణంగా పెట్టి ఇలాంటి ఓవర్ లోడ్ వాహనాల్లో ప్రయాణించవద్దని హెచ్చరించారు. అనంతరం ఆటో డ్రైవర్‌కు గట్టిగా కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆటోలో కేవలం పరిమిత సంఖ్యలోనే ప్రయాణికులను ఎక్కించుకోవాలని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తగు సూచనలు చేశారు. సొంత లాభం కోసం ప్రయాణికుల ప్రాణాలతో ఆడుకోవద్దని డ్రైవర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజేష్ హోంగార్డు చెంచయ్య పోలీసు సిబ్బంది పాల్గొన్నారు





# కోటనెమలిపురి అడ్డరోడ్డు వద్ద ఘోర ప్రమాదం: బైక్‌ను ఢీకొట్టిన కారు, ఒకరికి తీవ్ర గాయాలు

**(రాజుపాలెం )(జన సముద్రం )(నాయక్)**
కోటనెమలిపురి అడ్డరోడ్డు వద్ద శనివారం ఒక ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన ఒక కారు, మోటార్ సైకిల్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న సానికొమ్ము రాఘవేందర్ రెడ్డి అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.
ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే రాజుపాలెం సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) మనికృష్ణ తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రక్తం మడుగులో పడి ఉన్న బాధితుడిని గమనించిన ఎస్ఐ, వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌ను రప్పించారు. అనంతరం గాయపడిన రాఘవేందర్ రెడ్డిని మెరుగైన వైద్యం కోసం పిడుగురాళ్లలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాధితుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# గుడ్లవల్లేరు మండలంలో రూ.4.17 కోట్ల నిధులతో రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభించిన..ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**- పోలిమెట్ల-పెంజంద్రకు రూ.1.10 కోట్లు,**
**కొతవరం-చేవేంద్రకు రూ.1.80 కోట్లు...**
**- గాదెపూడి ఎం.ఎన్.కె రహదారికి రూ.57 లక్షలు....**
**- విన్నకోట, కట్టవాని చెరువులో రూ.74 లక్షల పనులు ఇప్పటికే ప్రారంభం....**
**- గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల వ్యవస్థ అస్తవ్యస్తం....**
**- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో.....మారుమూల గ్రామాలకు రోడ్లు**
**- ప్రజల మంచి కోసం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవండి....**
**గుడ్లవల్లేరు మండలంలో సాస్కి నిధులతో రూ.4.17 కోట్లతో చేపట్టిన పలు రోడ్ల అభివృద్ధి పనులకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శ్రీకారం చుట్టారు. కూటమి నాయకులతో కలిసి ఆయా గ్రామాల్లో రోడ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే రాము ప్రారంభించారు.**



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు.29.**
విన్నకోట, కట్టవాని చెరువు గ్రామాల్లో ఇప్పటికే రూ.74 లక్షల నిధులతో రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభం కాగా... తాజాగా పోలిమెట్ల నుంచి పెంజంద్ర వరకు రూ.1.10 కోట్లతో, కొతవరం నుంచి చేవేంద్ర వరకు రూ.1.80 కోట్లతో, గాదెపూడి ఎం.ఎన్.కే రహదారికి రూ.57 లక్షలతో చేపట్టిన రోడ్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు.
చాలాకాలంగా రోడ్లు అధ్వానంగా ఉండటంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు గత పర్యటనల్లో ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల పర్యటనల్లో ప్రజలు తెలిపిన రోడ్ల సమస్యలను గుర్తించి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించడంపై ఎమ్మెల్యే రాముకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా గుడివాడ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో పర్యటిస్తున్న సమయంలో ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన రోడ్ల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని చెప్పారు.
గత ప్రభుత్వం రోడ్ల నిర్వహణ, అభివృద్ధిపై నిర్లక్ష్యం చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా రహదారుల పరిస్థితి దారుణంగా మారిందని ఎమ్మెల్యే రాము విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.
సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. మారుమూల గ్రామాలకు సైతం మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నిధులను సమర్థవంతంగా వినియోగిస్తున్నామని చెప్పారు.
మంచి రోడ్లు ఉంటే గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కావడంతో పాటు రైతులు తమ పంటలను మార్కెట్లకు తరలించేందుకు, విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు, అత్యవసర సమయంలో వైద్య సేవలు అందుకునేందుకు ఎంతో ఉపయోగకరంగాఉంటాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
గుడివాడ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడమే తన లక్ష్యమని, రోడ్ల సమస్యలపై ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రాము హామీ ఇచ్చారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహకారంతో నియోజకవర్గంలో ఇప్పటికే పలు రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టామని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.
ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విజ్ఞప్తి చేశారు.
అభివృద్ధి కార్యక్రమాల్లో గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ ,మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి, మండల టిడిపి అధ్యక్షుడు పోలవరపు వెంకటరావు, టిడిపి నాయకులు వల్లభనేని వెంకట్రావు, చేకూరు జగన్మోహనరావు,కొడాలి రామరాజు, శ్రీ కొండలమ్మ అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ ఈడే మోహన్, గోవాడ శివ, అబ్దుల్ సత్తార్,తూము పద్మజ,పామర్తి సత్తిబాబు, గాదెపూడి నాయకులు రవి, పార్థసారథి,వెంకటేశ్వరరావు సుబ్బారావు, బి. ఏడుకొండలు,నత్త నాగరాజు, పాగోలు భగవన్నారాయణ, కన్య భాస్కరరావు, వి. జనార్దన్ రావు, కొతవరం గ్రామ నాయకులు మల్లిపెద్ది సుబ్రమణ్యం, యోగేంద్ర, కంచర్ల ప్రకాష్, మద్దాల జోజీ, చిట్టి వీరరాజు, ఈడే కృష్ణ రావు, యార్లగడ్డ వెంకన్న, పోతూరాజు, పిచ్చి ఈశ్వరరావు, సత్యనారాయణ, కె. శేఖర్ బాబు, తూము శంకర్ రావు, ఎం. నాగన్న పోలిమెట్ల నాయకులు. అట్లూరి శ్రీరామచంద్ర ప్రసాద్, అట్లూరి గోపాలకృష్ణ, కలపాలి వెంకటేశ్వరరావు, కాటూరి శ్రీనివాసరావు, అట్లూరి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

# వరిలో కాండం తొలిచే పురుగు నివారణకు రైతులు అప్రమత్తంగా ఉండాలిలి - వ్యవసాయ విస్తరణాధికారి శ్రీధర్ రెడ్డి

**జన సముద్రం న్యూస్,కోహెడ, ఆగస్టు 29:**
**(కోహెడ ప్రసాదరావు)**
ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వరికాండం తొలిచే పురుగు ఉధృతి పట్ల రైతులు అప్రమత్తంగా వ్యవహరించాలని వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు.
సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని వరి పంటపొలాలను ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం వరి పంట పిలక దశలో ఉందని, ఈ దశలో కాండం తొలిచే పురుగు ( స్టీమ్ బోరర్)ఉధృతి పెరిగే అవకాశం ఉందని అన్నారు.
కాండం తొలిచే పురుగు ఆశించినప్పుడు వరి మొక్క మధ్య కాడలోకి పురుగు ప్రవేశించి నష్టాన్ని కలిగిస్తుందని, పిలక దశలో పురుగు ఆశించినప్పుడు మధ్య కాడ ఎండిపోయి డెడ్ హార్ట్ లక్షణంకనిపిస్తుందని వివరించారు. మొక్కను లాగితే సులభంగా బయటకు రావడం, కాండంలో పురుగు లేదా దాని విసర్జన పదార్థాలు కనిపించడం వంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు.



వీటి నివారణకు గానురైతులు తీసుకోవాల్సిన చర్యలను ఆయన వివరించారు.
పొలాన్ని తరచుగా పరిశీలించి కాండం తొలిచే పురుగు లక్షణాలను తొలుత గుర్తించాలని సూచించారు.
పొలంలో ఎకరానికి మూడు లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసి పురుగు ఉధృతిని పర్యవేక్షించాలని ఆయన అన్నారు.
పురుగు మందులను అవసరానికి మించి లేదా విచక్షణారహితంగా పిచికారీ చేయకూడదని వివరించారు.
పొలంలోఅధికంగా నత్రజని ఎరువులు వాడకుండా సమతుల్య ఎరువుల యాజమాన్యం పాటించాలని కోరారు.
నాటు వేసిన తర్వాత 15-20 రోజుల మధ్యలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు లేదా కార్టాప్ హైడ్రాక్లోరైడ్ 4జి గుళికలు 8 కేజీలు లేదా క్లోరంట్రానిలిప్రోల్ 4జి గుళికలు 4 కేజీలు ఎకరానికి వేసుకోవాలని తెలిపారు. పురుగు ఉధృతి అధికంగా ఉన్నట్లయితే కార్టప్ హైడ్రాక్లోరైడ్ 400 గ్రా/ఎకరానికి లేదా క్లోరంట్రానిలిప్రోల్ 60 మి.లీ.ఎకరానికి లేదా ఐసొసైక్లోసీరమ్ 120 మిల్లీలీటర్లు ఎకరానికి పిచికారి చేసుకున్నట్లయితే చాలా వరకు ఉధృతిని అరికట్టవచ్చని సూచించారు.
రైతుల అప్రమత్తంగా వ్యవహరించే చీడపీడల నుండివరిచేనులనుకాపాడుకోవాలనిసూచించారు.
కార్యక్రమంలో రైతులు వట్టిపల్లి రవీందర్ రెడ్డి, తాటిచెట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రత కొరకు 30 సిసి టీవీ కెమెరాలు ఏర్పాటు

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 29**
మాచర్ల: పట్టణంలో ప్రజల భద్రత హేతువుగా 30 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని పోలీస్ వర్గాలు ప్రకటించాయి. ద్విచక్రవాహనాల చోరీ, దొంగతనాలు, నేరాల నిర్వహణలను అరికట్టడానికి మరియు ప్రధాన కూడళ్లలో ప్రజల భద్రత పెంపొందించడానికి ఈ కొత్త మంత్రిక చర్య అమలులోకి తెస్తున్నట్లు చెప్పారు.
ఇప్పటికే పట్టణంలోని ముఖ్యమైన మార్కెట్ ప్రాంతాలు, బస్టాండ్ ప్రాంతాలు, ప్రధాన రహదారులు మరియు జనంగా చేరే తరచూ ఉండే స్థలాలలో కెమెరాల యొక్క స్థలల నిర్ణయాలు జరిగినబట్టి త్వరలోనే విభాగంగా ఇన్‌స్టాల్ పని ప్రారంభమవుతుందని పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ వెల్లడించారు. “నేరాల నియంత్రణకు ప్రత్యేక నిఘా కార్యక్రమంలో భాగంగా ఈ సీసీటీవీ వ్యవస్థ ద్వారా గమనింపు పెంచి, సంఘటనలకు తక్షణ స్పందన ఇచ్చే విధంగా అమలు చేస్తాం“ అని అధికారులు చెప్పారు.
పట్టణ ప్రజల నుంచి సహకారం కోరుతూ, అనుమానాస్పదవ్యక్తులపైసమాచారాన్ని పోలీసులకు వెంటనే తెలియజేయాలని సూచించారు.
స్థానికవాసుల సూచనలు, కెమెరాల ఉచిత గమనింపు ద్వారా సంఘటిత సంఘటనలను శీఘ్రతా గుర్తించడం, దోషలను గణనీయంగా



తగ్గించడంలో పెద్ద సహాయమవుతుందని పేర్కొన్నారు.
అలాగే సోషల్‌మీడియా ద్వారా ప్రబలంగా ప్రచారం చెందుతున్న ‘గోలుసు కట్టు‘ (చెన్నిపట్టుబట్టే) ఫ్లాట్‌ఫార్మ్ లాంటి యాప్స్కు సంబంధించిన మోసాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.
ఆన్‌లైన్ లో ముందుగా యాప్ అప్డేట్ చేయడాన్ని మనకధికారి చేసినట్టు చూపించి, తక్షణంలో కొంత నగదును వచ్చేలా చూపిస్తారని, తర్వాత ఆ యాప్ ద్వారా వ్యక్తుల వ్యక్తిగత సమాచారాన్ని తీసుకుని బానిస-లైక్ మోసగించడం జరిగిందని పోలీసులు అన్నారు. కావున:
అనుమానాస్పద యాప్స్ ఇన్‌స్టాల్ చేసేముందు



విశ్వసనీయత పరిశీలించండి.
లింక్స్ లేదా తొందరపడే పిలిచే సందేశాలపై క్లిక్ చేయవద్దు.
తెలివైన పాస్‌వర్డులు వాడండి, ఏపీ ఐడీ/బ్యాంక్ వివరాలు ఎప్పుడూ ఇవ్వవద్దు.
ఎలాంటి ఆర్థిక లావాదేవీలు చేయేముందు పరిచయులకోసం అధికారిక వెబ్‌సైట్ లేదా అప్రమేయం చూసి నిర్ధారించుకోండి.
మోసం జరిగిన సంఘటన ఉంటే వెంటనే జిల్లా పోలీస్‌స్టేషన్‌కు తెలియజేయండి.
పట్టణ పోలీసులు మరియు స్థానిక అధికారులు ఈ కార్యక్రమం గురించి మరిన్ని వివరాలు సమీప కాలంలో విడుదల చేస్తారని, ప్రజల సహకారం ముఖ్యమని మరోసారి ఆకాంక్షించారు.

## తమిళనాడు గవర్నర్ ను కలిసిన ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఆగష్టు 29**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తమిళనాడు గవర్నర్ గా నియమితులైన సందర్భంగా కిరణ్ కుమార్ రెడ్డి గారిని అన్నమయ్య జిల్లా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ఎం నరసింహులు మాట్లాడుతూ కిరణ్ కుమార్ రెడ్డి గారు గొప్ప రాజనీతిజ్ఞుడు, పరిపాలనదక్షుడు, ఆయనను తమిళనాడు గవర్నర్ గా నియమించడం సంతోషదాయకమని కొనియాడారు. జిల్లా మీడియా ఇన్చార్జ్ కరెడ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సుపరిపాలన అందించిన గొప్ప ముఖ్యమంత్రిగా ఆయనను కొనియాడారు. మీసేవ, రూపాయికి కిలో బియ్యం, రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం స్టేట్ మిల్క్ మిషన్, రైతులకు జీరో వడ్డీ రుణం, స్త్రీ నిధి మహిళా బ్యాంక్, 1.16 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్, ఇందిర జలప్రభ వంటి అద్భుతమైన పథకాలతో ప్రజా రంజక పాలన అందించి ఉమ్మడి రాష్ట్ర విభజనను చివరి వరకు వ్యతిరేకించి పోరాడిన గొప్ప రాజకీయ నాయకుడిగా ప్రజల మనసులో నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బాలాజీ, భూషణయ్య, మండల నాయకులు మధు, మల్లికార్జున, తోట రాజా తదితరులు పాల్గొన్నారు

## రూఫ్ లైన్ కాలనీ 8వ వార్డులో జరుగుతున్న వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, ఆగష్టు 29;**

మాచర్ల పట్టణంలోని రూఫ్ లైన్ కాలనీ 8వ వార్డులో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో కాలనీవాసుల దాహం తీర్చేందుకు నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు శరవేగంగా జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందని మాచర్ల నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి చల్లా రాజారత్నం తెలియజేశారు.

## ఘనంగా ముగిసిన చినవెంకన్న పవిత్రోత్సవాలు - నేటి నుంచి నిత్యార్జిత సేవలు పునఃప్రారంభం



పవిత్రోత్సవాల ముగింపు సందర్భంగా మహా పూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చకులు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 29 ద్వారకాతిరుమల ప్రతినిధి**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి పవిత్రోత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు శనివారం అర్చకులు శాస్త్రోక్తంగా మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆగమ శాస్త్ర ప్రకారం నాలుగు రోజుల పాటు కన్నుల పండువగా సాగిన ఈ పవిత్రోత్సవాలు పూర్ణాహుతితో పరిసమాప్తమయ్యాయి. ఉత్సవాల కారణంగా నాలుగు రోజులు పాటు నిలిపివేసిన శ్రీవారి నిత్యార్జిత కల్యాణాలు, ఆర్జిత సేవలు నేటి నుంచి యథావిధిగా పునఃప్రారంభం కానున్నాయని దేవస్థానం అధికారులు తెలిపారు. భక్తులు తిరిగి యథావిధిగా స్వామివారి ఆర్జిత సేవల్లో పాల్గొనవచ్చని తెలిపారు.

## కుడి కాలువ లో పడి గీతకార్మికుడి మృతి



**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 29**

విజయపురిసౌత్: ఈత కల్లు గీస్తూ గీత కార్మికుడు ప్రమాదవశాత్తు సాగర్ కుడి కాలువ లో పడి మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది.మాచర్ల మండలం పశువేముల గ్రామానికి చెందిన పోచమల్ల ఏసోబు (45) సాగర్ కుడి కాలువ వద్ద ఉన్న కళ్ళు గీసేందులు చెట్టు ఎక్కాడు.కళ్ళు గీస్తుండగా కాళ్లకు కట్టుకున్న తాడు తెగిపోవడం తో ఏసోబు సాగర్ కుడి కాలువ నీటి ప్రవాహంలో పడి గల్లంతయ్యాడు. స్థానికులు మృతదేహం కోసం గాలించగా శవమై తేలాడు.మృతుడి భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు విజయపురిసౌత్ ఎస్ ఐ గిరిబాబు తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## ఛలో ఢిల్లీని జయప్రదం చేయండి. సీపీఐ కుక్కునూరు కార్యదర్శి కొన్నె. లక్ష్మయ్య



**కుక్కునూరు, ది. 20 ఆగష్టు 2026. జనసముద్రం ప్రతినిధి మణికంఠ.**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో జరిగే " బద్లావ్ జరూరీ హై - మార్పు కావాలి" మహర్యాలీని జయప్రదం చేయాలని సీపీఐ కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె. లక్ష్మయ్య పిలుపునిచ్చారు. స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయిన మాట్లాడారు. దేశ ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ధరల పెరుగుదలను అరికట్టాలని, సార్వత్రిక విద్య, వైద్య విధానాన్ని అందరికీ అందుబాటులోకి తేవాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతు పండించిన పంటలకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర , నిరుద్యోగులకు మెండుగా ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. కాగా పోలవరం ప్రాజెక్టు ముంపులో మిగిలి ఉన్న భూములను కుక్కునూరు మండలాన్ని యూనిట్ గా తీసుకొని పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు ఇచ్చిన తరహాలోనే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు కూడా పరిహారం చెల్లించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వరకా. శ్యామల,జిల్లా సమితి సభ్యులు అయితా. సురేష్ బాబు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వరుని దర్శనానికి బారులు తీరిన భక్తజనం







**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.29.**

మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు శనివారం భక్తజనంబారులుతీరటంతోఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది.
భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన వేలాది మంది భక్తులకు భారీ అన్న సమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థిక సాయంతో జరిగిందని నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ తెలిపారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు. తొలుత స్వామివారికి విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారి దర్శనానికి అధికసంఖ్యలో భక్తులు బారులు తీరారు.

స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.

## వినియోగదారులకు వారి హక్కుల గురించి కరపత్రాలు పంపిణీ చేస్తున్న వినియోగదారుల సంఘం నాయకులు

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 29**

ప్రతి కొనుగోలుదారుడు ఒక వినియోగదారుడేనని, వస్తువులు, సేవలు పొందే సమయంలో తమ హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎప్పటికప్పుడు
వినియోగదారుల న్యాయస్థానాలు ఇచ్చే తీర్పులను తెలుసుకోవాలని కన్స్యూమర్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం పల్నాడు జిల్లా అధ్యక్షుడు మురికిపూడి ప్రసాద్ సూచించారు.
వినియోగదారుల హక్కులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శుక్రవారం చిలకలూరిపేట పట్టణంలోని గడియార స్తంభం సెంటర్‌లో ఫోరం నాయకులు కరపత్రాలను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా మురికిపూడి ప్రసాద్ మాట్లాడుతూ వస్తువులు కొనుగోలు చేసే ప్రతి సందర్భంలో బిల్లు తీసుకోవడం అలవాటుగా మార్చుకోవాలన్నారు.



వస్తువు నాణ్యత, ధర, తయారీ తేదీ, గడువు తేదీ, బరువు, వారంటీ తదితర వివరాలను పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేయాలని సూచించారు.
వస్తువుల్లో నాణ్యత లోపాలు ఉన్నా, సేవల్లో లోపాలు ఎదురైనా, అధిక ధరలు వసూలు చేసినా
వినియోగదారులు ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. తప్పుడు ప్రకటనలు, నకిలీ ఉత్పత్తులు, గడువు ముగిసిన వస్తువుల విక్రయాలు వంటి వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.
ఆన్‌లైన్ కొనుగోళ్ల విషయంలో కూడా
వినియోగదారులు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని, కొనుగోలు చేసిన వస్తువుకు సంబంధించిన బిల్లు, ఆర్డర్ వివరాలు, చెల్లింపు రశీదులు, ఫిర్యాదులకు సంబంధించిన ఆధారాలను భద్రపరుచుకోవాలని సూచించారు.
వినియోగదారులకు అన్యాయం జరిగినప్పుడు చట్టపరంగా ఫిర్యాదు చేసే హక్కు ఉందని,
హక్కులపై అవగాహన ఉంటే మోసాలను చాలా వరకు అరికట్టవచ్చని మురికిపూడి ప్రసాద్ తెలిపారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం తమ ఫోరం నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని చెప్పారు.
కార్యక్రమంలో ఫోరం నాయకులు, సభ్యులు పాల్గొని ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు.

## సీఎం పర్యటనతో గ్రామాల్లో క్లీన్ స్వీప్ నరసాపురంమొగల్తూరులో పారిశుద్ధ్య పనులు వేగవంతం

**నరసాపురం ఆగస్టు 29**
**జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో నరసాపురం నియోజకవర్గంలో
అధికారులు పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించారు. సీఎం పర్యటించే ప్రాంతాలు, ప్రధాన రహదారులు, కూడళ్లు, సభా ప్రాంగణ పరిసరాలను శుభ్రంగా తీర్చిదిద్దేందుకు సిబ్బంది విస్తృతంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు.
మొగల్తూరు మండలంలోని గ్రామాల్లో రోడ్ల వెంట పేరుకుపోయిన చెత్తను తొలగించడంతో పాటు శు



భ్రం చేస్తున్నారు. రహదారులపై దుమ్ము, మట్టిని తొలగించి అవసరమైన చోట్ల శుభ్రపరిచే పనులు కొనసాగుతున్నాయి. సీఎం పర్యటన మార్గం మొత్తం పరిశుభ్రంగా కనిపించేలా అధికారులు చర్యలు చేపట్టారు. పారిశుద్ధ్య సిబ్బంది ఉదయం నుంచే రంగంలోకిదిగిరహదారులు,ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు, ప్రధాన కూడళ్లను శుభ్రం చేస్తున్నారు. పర్యటన నేపథ్యంలో అధికారులు క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షిస్తూ సిబ్బందికి పలు సూచనలు చేస్తున్నారు. సీఎం పర్యటన కారణంగా గ్రామాల్లో ఒక్కసారిగా పారిశుద్ధ్య పనులు ఊపందుకోవడంపై స్థానికులు స్పందిస్తూ..
ఇదే తరహాలో ప్రతిరోజూ పారిశుద్ధ్యంపై అధికారులు దృష్టి సారిస్తే గ్రామాలు మరింత పరిశుభ్రంగా ఉంటాయని అభిప్రాయపడుతున్నారు.

## సీఎం పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

- మొగల్తూరులో హెలిప్యాడ్, సభా ప్రాంగణం పనులపై జిల్లా అధికారుల పరిశీలన
- అధికారులకు పలు సూచనలు చేసిన రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్





**మొగల్తూరు ఆగస్టు 29**
**జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ ఒకటో తారీకు మొగల్తూరులో పర్యటించనున్న నేపథ్యంలో మొగల్తూరులో జిల్లా అధికారుల సీఎం పర్యటనకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హెలిప్యాడ్ ఏర్పాటు, సభా ప్రాంగణం, పార్కింగ్, ప్రజల రాకపోకలు, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. హెలిప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు సీఎం పర్యటనకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. సభకు పెద్ద సంఖ్యలో సుమారు 5000 మంది ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ప్రాంతాల ఏర్పాటు, వాహనాల రాకపోకలకు ప్రత్యేక మార్గాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండాలని, నిర్ణయించిన గడువులోగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులు దిశానిర్దేశం చేశారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సీఎం పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. సీఎం చంద్రబాబు పర్యటన గురించి రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు మాట్లాడుతూ ముఖ్యసమంత్రి చంద్రబాబు నాయుడు కమిట్మెంట్ ఉన్న నాయకుడు అని నరసాపురం నియోజకవర్గంలో పర్యటించడం శుభ పరిణామం అని కొనియాడారు.
భవిష్యత్తులోనరసాపురం నియోజవర్గం మొగల్తూరు, నరసాపురం ప్రాంతాలను ఇండస్ట్రియల్ హబ్ గా మార్చే ప్రపోజల్ సీఎం దృష్టికి తీసుకెళ్తామని కొతపల్లి సుబ్బారాయుడు తెలిపారు. పర్యటన నేపథ్యంలో మొగల్తూరులో అధికారులు, పోలీసు సిబ్బంది విస్తృతంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ నయీమ్ అస్మి తోపాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 6 వేల ఓట్ల తొలగింపుపై ప్రచారం అవాస్తవం: సహాయ ఎన్నికల నమోదు అధికారి రాము

**అన్నమయ్య జిల్లా వార్తాలోకం ఆగస్టు 29**

పుంగనూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఎస్ఐఆర్ కార్యక్రమంలో 6 వేల ఓట్లు తొలగించారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని సహాయ ఎన్నికల నమోదు అధికారి రాము స్పష్టం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ మృతి చెందినవారు, ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన వారి ఓట్లను మాత్రమే నిబంధనల మేరకు తొలగించినట్లు ఆయన తెలిపారు. ఇటువంటి అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఆయన సూచించారు. పుంగనూరు రూరల్ ప్రాంతానికి సంబంధించి ఓటరు జాబితాలో పొరపాట్లు ఉంటే సెప్టెంబరు 9 వరకు నిర్వహించే ప్రత్యేక శిబిరాల్లో సరిచేసుకోవచ్చన్నారు. అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చడంతోపాటు అనర్హులైన ఓటర్లను కొనసాగించబోమని సహాయ ఎన్నికల నమోదు అధికారి రాము స్పష్టం చేశారు.



# విలేఖరులు కావలెను

http://www.janasamudram.com

జనసముద్రం న్యూస్ పత్రిక లో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ
జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

సంప్రదించండి..
9494184136


Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram